News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :338 | ఖమ్మం | మంగళవారం జనవరి 21, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలి




- ఉపాధి హామీతో సంబంధం లేకుండా పేదలందరికీ 12వేలు ఇవ్వాలి
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి
- అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి
- వృద్దులు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పెన్షన్లు ఇవ్వాలి.
- సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.
- సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భారీ ధర్నా.

మున్సిపాలిటీల్లోని పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింప చేయాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అన్నింటినీ పేదలందరికీ అందించాలని డిమాండ్ చేస్తూ వైరా మున్సిపాలిటీ కార్యాలయం ముందు వందలమంది పేద ప్రజలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీలోని పేదలకు వర్తింపజేయాలని, ఉపాధి వివరాలు 2లో..

## తహసిల్దార్ కార్యాలయంలో మాస్క్ రాజాహావా

సీకే న్యూస్ జనవరి 20 నల్గొండ జిల్లా వేములపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో ఒక ప్రైవేటు వ్యక్తి అయిన మాస్కు రాజా హవా నడిపిస్తుండడం అతని వంతు ఐయింది అది చూసిన చుట్టుప్రక్కల గ్రామాల నుండి కార్యాలయానికి వచ్చేటటువంటి ప్రజలు ముక్కున వేలు వేసుకోవడం వారి వంతు అయింది.పూర్తి వివరాల్లోకి వెళితే వేములపల్లి మండలంలో సమాజంలో మంచి పట్టున్న మాస్క్ రాజా సమాజంలో తిరిగినటువంటి తన నైపుణ్యాన్ని రంగరించి చిన్న చిన్న పనుల కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగే అతను కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజల నాడిని తెలుసుకోవడం మాస్కు రాజా వంతు ఐయింది.రోజులు గడియగ కార్యాలయంలోని ఒక మండల అధికారితో పరిచయం పెంచుకున్న మాస్క్ రాజా మండలంలోని లోటుపాట్లను అధికారికి వివరించిన మాస్క్ రాజా ఇదే తడవుగా ఆ మండలాధికారిని తన ద్విచక్ర వాహనంపై తిప్పుతూ మండలంలోని







- పేదింటి ఆడబిడ్డలకు ఇచ్చే కళ్యాణ లక్ష్మి ఆన్లైన్ కూడా మాస్క్ రాజా హవానే
- మాస్కు రాజా నైపుణ్యం తోటే అధికారులకు దుడ్లు

వివరాలు 2లో..

## దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..

- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరైన ముఖ్యమంత్రులు
- మంత్రులతో కలిసి స్విట్జర్లాండ్ పర్యటన
- జ్యూరిచ్ ఎయిర్ పోర్ట్ లో కలిసిన రెండు రాష్ట్రాల సీఎంలు, మంత్రులు



తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల అరుదైన కలయికకు సంబంధించిన ఫొటో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విదేశీ పెట్టుబడుల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు మంత్రి శ్రీధర్ బాబు, అధికారుల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లారు.

వివరాలు 2లో..

## నేటి నుంచి గ్రామసభలు

### పకడ్బందీగా పథకాల లబ్ధిదారుల ఎంపిక

### సీఎస్ శాంతికుమారి



రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు మంగళవారం నుంచి ఈ నెల 24 వరకు గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపిక, కొత్త దరఖాస్తుల వివరాలు 2లో..

### జగన్ మీకు దత్తపుత్రుడు...

## 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్



- వైసీపీ ఐదేళ్ల పాలన ఒక విపత్తు అన్న అమిత్ షా
- రాష్ట్రంలో విధ్వంసం జరుగుతుంటే ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అన్న షర్మిల
- దమ్ముంటే వైసీపీ పాలనపై కేంద్ర సంస్థలతో దర్యాప్తు జరిపించాలని సవాల్

వివరాలు 2లో..

## ప్రారంభోత్సవం తర్వాత మూతబడిన ఆ తలుపులు మళ్లీ తెరుచుకోలేదు

### కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత విమర్శ

- వరంగల్ నగర ప్రతిష్ఠను పెంచేందుకు కేసీఆర్ నిర్మించారన్న కవిత
- కాళోజీ కళాక్షేత్ర నిర్మాణం తన ఘనతగా రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారని విమర్శ
- కాళోజీ కళాక్షేత్రాన్ని వినియోగంలోకి తీసుకు రావాలన్న కవిత



వరంగల్‌లో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన కాళోజీ కళాక్షేత్రం తలుపులు ప్రారంభోత్సవం కోసం తెరుచుకున్నాయని, ఆ తర్వాత మూసిన తలుపులు మళ్లీ తెరుచుకోవడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. వివరాలు 2లో..

## హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదుల వెల్లువ



- ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న హైడ్రా
- ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించిన రంగనాథ్
- సాయంత్రం ఆరు గంటల వరకు ఫిర్యాదుల స్వీకరణ

హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో గల హైడ్రా కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ప్రతి సోమవారం ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేలా హైడ్రా ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈరోజు ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. బాధితుల నుంచి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.

వివరాలు 2లో..

## దావోస్‌లో ఘనంగా గ్రాండ్ ఇండియా పెవిలియన్

- పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి బృందం
- తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు
- విమానాశ్రయంలో తారసపడిన ఏపీ, తెలంగాణ ముఖ్యమంత్రులు



దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో గ్రాండ్ ఇండియా పెవిలియన్ ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు కేంద్ర మంత్రులు జయంత్ చౌధరి, చిరాగ్ పాస్వాన్, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, అధికారులతో సహా ఇతర ప్రముఖులు ఈ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అంతకుముందు సోమవారం ఉదయం రేవంత్‌రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధుల బృందం తొలుత స్విట్జర్లాండ్‌లోని జ్యూరిక్ విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి దావోస్‌కు పయనమైంది. జ్యూరిక్ విమానాశ్రయంలో దిగిన సీఎం రేవంత్ బృందానికి ప్రవాస తెలంగాణవాసులు ఘన స్వాగతం పలికారు.

వివరాలు 2లో..



## 'జగన్‌తో సీబీఐ కుమ్మక్కు'

- అక్రమాస్తుల కేసులో ఎన్ని వాయిదాలు వేసినా అభ్యంతరం చెప్పడం లేదు
- డిశ్చార్జి పిటిషన్లు విచారించిన ఐదుగురు జడ్జిలు బదిలీ అయ్యారు..
- 'సుప్రీం'లో రఘురామకృష్ణరాజు తరఫు న్యాయవాది వాదనలు
- కేసు ట్రయల్ వేరే రాష్ట్రానికి బదిలీ చేసేందుకు కోర్టు విముఖత
- తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా

వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసులో సీబీఐ.. నిందితుడితో కుమ్మక్కైందని, అందుకే వారు ఏ వాయిదానూ వ్యతిరేకించడం లేదని ఏపీ శాసనసభ ఉప సభాపతి రఘురామకృష్ణరాజు తరఫు న్యాయవాది సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసుల్లో డిశ్చార్జి అప్లికేషన్లపై విచారించి తీర్పు రిజర్వు చేసిన తర్వాత ఐదుగురు జడ్జిలు బదిలీ అయ్యారని పేర్కొన్నారు. ఇది ఒకసారి జరిగితే ప్రమాదం అనుకోవచ్చని.. రెండోసారి సంభవిస్తే కాకతాళీయంగా భావించొచ్చని.. మూడోసారీ జరిగితే శత్రుచర్యగా

వివరాలు 2లో..

## నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలంటూ డిమాండ్లు...

## టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు

- ఈ అంశంపై ఎవరూ మాట్లాడవద్దన్న పార్టీ అధిష్ఠానం
- బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆదేశం
- వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించవద్దని సూచనం



ఏపీ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలంటూ డిమాండ్లు పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీరియస్ అయిన టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అత్యుత్సాహం వద్దని, ఈ అంశంపై ఎవరూ మాట్లాడొద్దని పార్టీ నేతలను ఆదేశించింది. మీడియా ముందు ఎవరూ బహిరంగ

వివరాలు 2లో..

# తహసిల్దార్ కార్యాలయంలో మాస్క్ రాజా హవా

- మొదటి పేజి తరువాయి

వివిధ వ్యాపారస్తుల దగ్గర తన హవాను పెంచుకున్నాడు అదే కాకుండా చిన్నచిన్న పనుల నిమిత్తమై కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలను మభ్యపెట్టి వారి యొక్క సర్టిఫికెట్స్ ని ముందుగానే వెరిఫికేషన్ చేసే మాస్క్ రాజా మీ సర్టిఫికెట్స్ కి ఏదో ఒక ఫామ్ జతపరచలేదని అలా కాకుండా నాకు నయానో భయానో ఇస్తే నేను కార్యాలయంలోని అధికరూలతో సంతకాలు పెట్టిస్తానని అంటున్నాడని పలువురు ప్రజలు వాపోయారు.ఇదిలా ఉండగా మండలానికి కూతవేటు దూరంలో ఉన్నటువంటి గ్రామం నుండి ఈ మధ్యనే ఒక మహిళ తన కుటుంబ సభ్యుల( ఫ్యామిలీ సర్టిఫికెట్) కోసం రాగా ఆమె దగ్గర మాస్కు రాజా డబ్బులు డిమాండ్ చేశాడని ఆ మహిళ కార్యాలయంలో గోడు వెళ్లబోసుకుందని సమాచారం ఇది ఒక్కటే కాకుండా తహసిల్దార్ కార్యాలయంలోనే భూమి రిజిస్ట్రేషన్ పనులు జరుగుతుండడంతో రిజిస్ట్రేషన్ కోసం వచ్చే రైతులకు పరిచయం పెంచుకుని నేను సాక్షి సంతకం చేస్తానని పదుల సంఖ్యలో రైతుల దగ్గర డబ్బులు వసూలు చేసి సంతకం చేశాడని సమాచారం.పేద ఆడపడుచులకు వచ్చేటటువంటి కళ్యాణ లక్ష్మి సర్టిఫికెట్స్ ఆన్లైన్లో కూడా ఇతని ప్రమేయం ఉందని పలువురి ఆవేదన.ఇవన్నీ సాఫీగా జరుగుతుండడంతో ఈ మధ్యనే బదిలీపై వచ్చినటువంటి కార్యాలయ బాస్ యొక్క వాహనానికి మాస్కురాజే డ్రైవర్ గా ఉండడంతో అతని దందాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.కార్యాలయంలో మాస్కు రాజా చేసే హడావిడితో ప్రభుత్వ అధికారులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారని గుసగుసలు వినపడుతున్నాయి ఇప్పటికైనా ప్రభుత్వ పై అధికారులు కార్యాలయంలోని మాస్కు రాజా చేసే దందాలపై చర్యలు తీసుకోవాలని వివిధ పనులపై కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలు కోరుకుంటున్నారు

# మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తింప చేయాలి






- మొదటి పేజి తరువాయి

హామీతో సంబంధం లేకుండా పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలని, మున్సిపాలిటీ వార్డుల వారీగా సభలు ఏర్పాటు చేసి అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు పెంచిన పెన్షన్లు అమలు చేయాలని, మహిళలకు 2500 రూపాయల పథకం తోపాటు రాష్ట్ర ప్రభుత్వ హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఉపాధి హామీ పథకం అమలు చేయకపోవడంతో రెక్కల కష్టం మీద బతికే పేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాల మహిళలు ఉపాధి లేక ఇతర గ్రామాలకు రోజు వారిగా కూలి పనులకు వెళ్తున్నారని, పేద మహిళలను ప్రభుత్వం ఆదుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వర్తించకపోతే వైరా మున్సిపాలిటీలో ఉన్న నాలుగు వేల పేద కుటుంబాలకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని, ఉపాధి హామీతో సంబంధం లేకుండా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా మున్సిపాలిటీలోని పేదలందరికీ వర్తింప చేయాలని కోరారు. లేనిపక్షంలో పేదలను సమీకరించి భారీ ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, మేరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్, మండల కార్యదర్శులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, పారుపల్లి కృష్ణారావు, హరి వేంకటేశ్వరరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నర్సయ్య, గుడిమెట్ల మోహన్ రావు, గుమ్మ నరసింహారావు, షేక్ నాగుల్ పాషా, బాజోజు రమణ, మల్లేంపాటి రామారావు, వాసిరెడ్డి విద్యా సాగర్ రావు, బెజవాడ వీరభద్రం, సంక్రాంతి పురుషోత్తం, యనమద్ది రామకృష్ణ, చిత్తారు నాగరాజు, మల్లెంపాటి ప్రసాదరావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య,

మాడపాటి మల్లికార్జున్, మాడపాటి వెంకటీ, అమరనేని కృష్ణ, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షుల నరసింహ చారి, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, చావా కళావతి, ఎస్.డి పాషా, దేవుళ్ళ కృష్ణా తదితరులు పాల్గొన్నారు.

**ప్రజల సంక్షేమమే మా ధ్యేయం ...**

**వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్**

ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలో అమలు చేయాలని సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ముందు జరిగిన ధర్నాను ఉద్దేశించి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రకటించి అమలు చేస్తుందని తెలిపారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసాతో అమలు చేస్తుందని, ఈ నేపథ్యంలో భూమి లేని పేదలకు 12 వేల రూపాయలు అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు వర్తించే పరిస్థితి లేనందున ఈ పథకాన్ని కూడా మున్సిపాలిటీల్లో వర్తింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, అలాగే సోమవారం జరుగుతున్న వైరా మున్సిపాల్టీ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం పెట్టిస్తానని హామీ ఇచ్చారు. లేనిపక్షంలో మున్సిపాలిటీ పరిధిలోని పేదలకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం వైపు నుంచి ప్రజలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసేవిధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ప్రజలకు హామీ ఇచ్చారు.

# ‘జగన్‌తో సీబీఐ కుమ్మక్కు’

- మొదటి పేజి తరువాయి

చూడాలని ధర్మాసనానికి విన్నవించారు. జగన్ అక్రమాస్తుల కేసు విచారణలో అసాధారణ జాప్యం జరుగుతున్నందున.. ఈ కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని, సాక్షులను ప్రభావితం చేస్తున్న జగన్ బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ రఘురామ దాఖలు చేసిన రెండు వేర్వేరు పిటిషన్లపై సోమవారం సుప్రీంకోర్టు విచారణ సందర్భంగా ఆయన తరఫు న్యాయవాది బాలాజీ శ్రీనివాసన్ ఈ మేరకు వాదనలు వినిపించారు.

ఈ ట్రయల్ ఎందుకు ఆలస్యమవుతుందో వివరాలు తెలపాలని డిసెంబరు 2న జస్టిస్ అభయ్ ఎస్.ఓక నేతృత్వంలోని ధర్మాసనం జారీ చేసిన ఆదేశాల మేరకు సీబీఐ డిసెంబరు 13న ధర్మాసనానికి అఫిడవిట్ సమర్పించింది. దాన్ని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం విచారణను ఈ నెల 20కి వాయిదా వేసింది. అందులో భాగంగా ఈ కేసు సోమవారం జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ సతీష్‌చంద్రశర్మతో కూడిన ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది.

**పదేళ్లయినా ట్రయల్ ప్రారంభం కాలేదు..**

ఈ కేసు ట్రయల్‌లో ఎందుకు జాప్యం జరుగుతుందో వివరిస్తూ తాము అఫిడవిట్ దాఖలు చేసినట్లు సీబీఐ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. జస్టిస్ బీవీ నాగరత్న స్పందిస్తూ.. తాజా పరిస్థితి ఏంటని రఘురామ తరఫు న్యాయవాదిని అడిగారు. ప్రస్తుతం డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న మీరు ఏం ప్రతిపాదిస్తారని ప్రశ్నించారు. పదేళ్లయినా ఈ కేసులో ఇప్పటి వరకు ట్రయల్ ప్రారంభం కాలేదని ఆయన చెప్పారు. హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది కదా? అని జస్టిస్ నాగరత్న ప్రశ్నించారు. హైకోర్టు పర్యవేక్షిస్తున్నా, పురోగతి లేదని బాలాజీ శ్రీనివాసన్ బదులిచ్చారు. పదేళ్లయినా డిశ్చార్జి అప్లికేషన్లపై ట్రయల్ కోర్టు తీర్పు వెలువరించలేదన్నారు. ఒకసారి జరిగితే అర్థం చేసుకోవచ్చని, ఐదుగురు ట్రయల్ కోర్టు జడ్జిలు డిశ్చార్జి పిటిషన్లపై విచారించి.. తీర్పు రిజర్వు చేసిన తర్వాత బదిలీ అయ్యారని పేర్కొన్నారు. దానికి సీబీఐ తరఫు న్యాయవాది జోక్యం చేసుకుంటూ ఇందులో 11 కేసులు, 120 మంది నిందితులు, 863 మంది సాక్షులు ఉన్నారని చెప్పారు.జస్టిస్ బీవీ నాగరత్న జోక్యం చేసుకుంటూ.. ఈ కేసు విచారణ అదే రాష్ట్రంలో (తెలంగాణ) జరగనివ్వండని అన్నారు. అందుకు రఘురామ న్యాయవాది బదులిస్తూ తాము ఎవరో ఒకరు ఈ కేసులను విచారించి, తీర్పు వెలువరించాలని మాత్రమే కోరుతున్నామని చెప్పారు. జగన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ జోక్యం చేసుకుంటూ ట్రయల్‌ను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలన్న కేసులో సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసిందని, తాము పిటిషనర్ అర్హతను ప్రశ్నించడంతో పెండింగ్‌లో పెట్టినట్లు తెలిపారు. కేసును హైకోర్టు పర్యవేక్షిస్తున్నందున ఇక్కడ పెండింగ్‌లో పెట్టడంలో అర్థం లేదన్నారు. జస్టిస్ బీవీ నాగరత్న జోక్యం చేసుకుంటూ ఈ కేసును తాము బదిలీ చేయబోమని వ్యాఖ్యానించారు. అందుకు రఘురామ న్యాయవాది స్పందిస్తూ.. దీనిపై పిటిషనర్ తో మాట్లాడి విషయం చెబుతానని, అందుకోసం వారం సమయం ఇవ్వాలని కోరారు. అందుకు ముకుల్ రోహత్గీ అభ్యంతరం వ్యక్తం చేశారు.

**అందుకే వారు ఏ వాయిదానూ వ్యతిరేకించరు**

జగన్ ఈ కేసును ముందుకు సాగకుండా పదేళ్లుగా అడ్డుకుంటున్నారని రఘురామ తరఫు న్యాయవాది పేర్కొన్నారు. దానికి జస్టిస్ సతీష్‌చంద్రశర్మ జోక్యం చేసుకుంటూ ఈ కేసు బదిలీని సీబీఐ కూడా వ్యతిరేకిస్తోందని గుర్తుచేశారు. రఘురామ న్యాయవాది బదులిస్తూ ‘ఈ కేసులో ఆయనతో (జగన్‌మోహన్‌రెడ్డి) సీబీఐ కుమ్మక్కయింది. అందుకే వారు ఏ వాయిదానూ వ్యతిరేకించరు’ అని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

# ప్రారంభోత్సవం తర్వాత మూతబడిన ఆ తలుపులు మళ్లీ తెరుచుకోలేదు

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆమె విమర్శలు గుప్పించారు. కాళోజీ కళాక్షేత్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించి చేతులు దులుపుకుందని విమర్శించారు. దీనిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాకపోవడాన్ని ఆమె తప్పుబట్టారు.వరంగల్ నగర ప్రతిష్ఠను పెంచేందుకు కేసీఆర్ ప్రభుత్వం కాళోజీ క్షేత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిందన్నారు. కాళోజీ కళాక్షేత్రం తన ఘనతగా

చిత్రీకరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దీనిపై చూపించిన శ్రద్ధ... దానిని వినియోగంలోకి తీసుకు రావడంపై పెడితే బాగుంటుందన్నారు.

# దావోస్ లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..

మొదటి పేజీ తరువాయి

ఇదే సదస్సులో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి దావోస్ కు వెళ్లారు.

విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రులకు యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో విమానాశ్రయంలోనే ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చంద్రబాబు కలుసుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా పలకరించుకున్నారు. మంత్రుల బృందంతో కలిసి ఎయిర్ పోర్ట్ లో ఫొటోలు దిగారు. తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు భుజంపై ఏపీ సీఎం చంద్రబాబు చేతులేసి, షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటో ప్రస్తుతం వైరల్ గా మారింది. అనంతరం రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇరువురు సీఎంలు చర్చించుకున్నారు.

# విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన పెంచుకోవాలి

మొదటి పేజీ తరువాయి

తీసుకొచ్చామని తెలిపారు. గతంలో రోడ్డు భద్రత అవగాహనపై వారోత్సవాలు ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు తీసుకొచ్చామన్నారు. రవాణా శాఖలో కొత్తగా స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. మీ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించాలని సూచించారు.

రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చామని చెప్పారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థి దశలోనే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్ పై ఒక పాఠంగా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్ లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన డీపీస్ స్కూల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# హైడ్రా కార్యాలయంలో ఫిర్యాదుల వెల్లువ

మొదటి పేజీ తరువాయి

అందిన ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని అధికారులకు హైడ్రా కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. సాయంత్రం ఆరు గంటల వరకు ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ ఉంటుంది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, హైదరాబాద్ నగరంలోని చెరువులు, ప్రభుత్వ భూములను కాపాడేందుకు హైడ్రాను ఏర్పాటు చేసింది. హైడ్రాకు పలు అధికారాలను కట్టబెట్టింది. ఈ క్రమంలో చెరువులను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేస్తోంది.

## జగన్ మీకు దత్తపుత్రుడు...

# ‘మోదానీ’కి దోచిపెట్టే ఏజెంట్

కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల తీవ్ర విమర్శలు గుప్పించారు. అమిత్ షా వ్యాఖ్యలు చూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని అన్నారు.

వైసీపీ ఐదేళ్ల పాలన ఒక విపత్తు అని అమిత్ షా అన్నారని... ఐదేళ్ల పాటు విధ్వంసం జరుగుతుంటే ఢిల్లీలో కూర్చొని వేడుక చూశారా? అని ప్రశ్నించారు. “ఆ ఐదేళ్లు కేంద్రంలో ఉన్నది మీరే కదా? రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను ఆపితే ఒక్కనాడైనా అడిగారా? రాజధాని లేని రాష్ట్రంగా 5 ఏళ్లు పాలన చేస్తుంటే కేంద్రానికి కనిపించలేదా? ఇష్టారాజ్యంగా రూ. 10 లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్లు అనిపించలేదా? సొంత బాబాయి హత్య కేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే... కేంద్ర హెూం మంత్రిగా మౌనంగా ఎందుకున్నారు? భారీ స్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయటపెట్టారా?” అని ప్రశ్నించారు.ఐదేళ్ల పాటు జగన్ మీకు దత్తపుత్రుడు, ఆడించినట్లు ఆడే తోలుబొమ్మ, పార్లమెంట్‌లో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంప్, రాష్ట్రంలో సహజ వనరులను ‘మోదానీ’కి దోచిపెట్టే ఏజెంట్ అని షర్మిల దుయ్యబట్టారు. మీ ఇష్టారాజ్యంగా 5 ఏళ్లు వైసీపీని వాడుకొని, రాష్ట్ర సంపదను దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని మొసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారని అన్నారు. 2019-2024 మధ్య జరిగిన విధ్వంసంలో కర్త జగన్ అయితే... కర్మ, క్రియ బీజేపీ ప్రభుత్వమేనని షర్మిల చెప్పారు. 10 ఏళ్ల పాటు విభజన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి, ఇప్పుడు అండగా ఉంటాం, రూ. 3 లక్షల కోట్లు ఇస్తాం, పూర్వవైభవం తెస్తామనే మీ మాటలు మరో మోసానికి నిదర్శనమని అన్నారు. మీ వ్యాఖ్యలకు మీరు కట్టుబడి ఉంటే, మీకు దమ్ముంటే... గత ఐదేళ్ల వైసీపీ పాలనపై వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# దావోస్‌లో ఘనంగా గ్రాండ్ ఇండియా పెవిలియన్

- మొదటి పేజి తరువాయి

ముఖ్యమంత్రికి, మంత్రి శ్రీధర్‌బాబుకు పుష్పగుచ్ఛాలు అందజేశారు. అదే సమయంలో వీరికి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు బృందం ఎదురైంది. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ఇరురాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు శ్రీధర్‌బాబు, లోకేశ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు తదితరులు కాసేపు ముచ్చటించుకున్నారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని బృందం ప్రతినిధులు జ్యూరిక్ నుంచి దావోస్‌కు రైలులో వెళ్లారు. అంతర్జాతీయ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసే పక్కా ప్రణాళికతో దావోస్ పర్యటనపై రాష్ట్ర ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగానే అక్కడ 21, 22, 23 తేదీల్లో జరిగే సదస్సులో పాల్గొంటున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారంపారిశ్రామికవేత్తలతో సమావేశమవుతారు. భారీ పెట్టుబడుల లక్ష్యంగా దాదాపు 15 ప్రపంచ దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరుపుతారు.

**తెలుగు జాతి అంతర్జాతీయంగా వెలుగొందాలి: చంద్రబాబు**

తెలుగు జాతి అంతర్జాతీయంగా వెలుగొందాలని చంద్రబాబు ఆకాంక్షించారు. ‘రెండు రాష్ట్రాలు.. ఒకటే స్ఫూర్తి’ అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలవటం ఆనందంగా ఉందని ఆయన ట్వీట్ చేశారు. జ్యూరిక్ విమానాశ్రయంలో చంద్రబాబును కలవడం సంతోషకరమని, తెలుగు రాష్ట్రాల భవిష్యత్తుపై చర్చించామని రేవంత్‌రెడ్డి చేసిన ట్వీట్‌కి స్పందనగా చంద్రబాబు రీట్వీట్ చేశారు.

**స్వల్ప సమయమైనా గౌరవప్రదమైన చర్చ**

**చంద్రబాబుతో సమావేశంపై ‘ఎక్స్’లో రేవంత్**

“ఈ రోజు జ్యూరిక్ విమానాశ్రయంలోని వెయిటింగ్ లాంజ్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును యాదృచ్ఛికంగా కలిశా. మా సమావేశంలో తెలుగు రాష్ట్రాల భవిష్యత్తుపై చర్చించుకున్నాం. స్వల్ప సమయమే మాట్లాడుకున్నా... చర్చ గౌరవప్రదంగా జరిగింది” అని సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ‘ఎక్స్’లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుకుంటున్న ఫొటోను తన పోస్ట్‌కు జత చేశారు.

# నేటి నుంచి గ్రామసభలు

- మొదటి పేజి తరువాయి

స్వీకరణ పకడ్బందీగా నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులకు నిర్దేశించారు. ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను పరిశీలించి ధ్రువీకరించిన తర్వాత తుది జాబితా ఖరారు చేయాలన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వ సంకల్పం, పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి అభిప్రాయాలను సేకరించాలని చెప్పారు. గ్రామసభల నిర్వహణ, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై సోమవారం సీఎస్ ఆదేశాలు జారీచేశారు. “కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటికే 11,65,052 మందికి సంబంధించిన 6,68,309 కార్డుల సమాచారాన్ని ఈ నెల 12న కలెక్టర్లకు పంపించాం. మరో 1.36 కోట్ల మందికి సంబంధించిన 41.25 లక్షల కార్డుల సమాచారాన్ని అవసరాన్ని బట్టి తెలియజేస్తాం. దీంతోపాటు గ్రామసభల్లో కార్డుల కోసం కొత్త దరఖాస్తులు తీసుకోవాలి. కుటుంబ పెద్ద, ఇతర సభ్యుల ఆధార్ కార్డులు, చిరునామా, మొబైల్ నంబర్, కులానికి సంబంధించిన వివరాలు నమోదు చేయాలి” అని సీఎస్ ఆదేశించారు. పక్కా ఇళ్లు లేని దరఖాస్తుదారుల సమాచారాన్ని కలెక్టర్లకు పంపించామని.. వాటిని పరిశీలించాలని సీఎస్ పేర్కొన్నారు. గ్రామసభల్లో కొత్త దరఖాస్తులు తీసుకోవాలన్నారు. కుటుంబ పెద్ద, ఇతర సభ్యుల వివరాలు నమోదు చేయాలని చెప్పారు. ప్రజాపాలన దరఖాస్తులను సైతం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇటీవల పురపాలికలు, నగరపాలక సంస్థల్లో విలీనమైన 156 పంచాయతీల్లోని కూలీలకు సైతం ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందని సీఎస్ తెలిపారు. రేషన్‌కార్డు దరఖాస్తుదారుల కోసం ఏర్పాట్లు గ్రామసభల్లో కొత్త రేషన్ కార్డుల జారీకి అధికారులు జాబితాను రూపొందించనున్నారు. ఈ జాబితాలో పేరు లేనివారు రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం దరఖాస్తు పత్రాన్ని రూపొందించింది. గ్రామసభలో ఈ పత్రాన్ని నింపి అందజేస్తే పరిశీలించి అర్హులకు రేషన్ కార్డులను అందించనుంది. ఈ మేరకు అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఆన్లైన్ మోసాలతో జాగ్రత్తగా ఉండాలి...

రామగుండం సి.పి ఆదేశాల మేరకు, షి టీం ఇంచార్జ్ మల్లన్న ఆధ్వర్యంలో 8 ఇంక్లైన్ కాలనీ లోని శాంతినికేతన్ ఇంగ్లిష్ మీడియం హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. దులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షి టీం సభ్యుడు సురేష్, హెడ్ మాస్టర్ సుభద్ర మరియు ,ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు

# డాక్టర్ వెంకటస్వామి మరణం మా గ్రామానికి తీరనిలోటు



**(సీ కే న్యూస్ ) చేగుంట** :మెదక్ జిల్లా కొర్విపల్లి గ్రామానికి చెందిన రిటైర్ వెటర్నరీ డాక్టర్ వెంకట స్వామి కొర్విపల్లి గ్రామం, చిన్న శంకరంపేట మండలం, శుక్రవారం 17-01-2025 నా గుండె పోటుతో కనుమూశారని అతడు తూప్రాన్, చేగుంట, చిన్న శంకరంపేట్, వెల్దుర్తి, మెదక్ మండలలో విధులు నిర్వహించి ఎంతో మంది మన్ననలు పొందినారు అతను అంటే మండలలో ని అన్ని గ్రామాలలో ప్రేమతో, జంతువులకు సేవ లందిచారని అతని మరణం జిర్ణించు కోలేనిది అని అతని జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మా మదిలో ఉంటాయని మండల ప్రజలు తెలిపారు, అతని ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూనము,వారికి భార్య , లక్ష్మి, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె, ఉన్నారు,మరియు వారి కుటుంబనికి కుమారులు ప్రగాఢ సానుభూతి తెలిపారు, చేగుంట మండలంలో, సీనియర్ అసిస్టెంట్ గా, శ్రీనివాస్, చేగుంట మండలంలో, విధులు నిర్వహిస్తున్నారు, వారి కుటుంబానికి, ప్రగడ సానుభూతి తెలిపారు మరియు మరణించిన. డాక్టర్ వెంకటస్వామి ఆత్మకు శాంతి చేకూరాలని పొలంపల్లి గ్రామ ప్రజలు తెలిపారు,

## రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ సైన్స్ ప్రాజెక్ట్ ల ప్రదర్శనలో ధర్మసాగర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థిని మధుప్రియ



**సి కే న్యూస్ జనవరి 20 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** పోలేపల్లి జడ్చర్ల ,మహబూబ్ నగర్ లో మూడు రోజులపాటు నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్, నేషనల్ కౌన్సిల్ ఫర్ రీసెర్చ్ డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ భారత ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రాజెక్టు పోటీలలో ,ఏ లిఫ్ట్ ఫర్ ప్యాడి బ్యాగ్స్ లోడింగ్ అను ప్రాజెక్టు ప్రదర్శన చేసి ప్రశంసా పత్రము పొందినది .ఈ విద్యార్థికి పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు గైడ్ టీచరుగా వ్యవహరించారు.వీరిని పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## పగటిపూట రాత్రిపూట ఇల్లు విడిచి వెళ్లేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి గోపాలపట్నం పోలీస్ సిబ్బంది



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 20** : వెస్ట్ సబ్ డివిజన్ సీఐ, ఎన్. శ్రీనివాసరావు గోపాలపట్నం క్రైమ్ ఎస్ఐ జి.తేజేశ్వరరావు వారి సిబ్బందితో కలిసి గోపాలపట్నం అజంతా పార్క్ ఏరియాలో నివాసం ఉంటున్నటువంటి ప్రజలకు ఒక సదస్సు ఏర్పాటు చేసి, పగటిపూట రాత్రిపూట ఇంటి దొంగతనాలు జరిగే విధానం గురించి వివరించి, ప్రజలు ఇల్లు విడిచి వెళ్లేటప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి , పోలీసు వారికి ముందుగా సమాచారం ఎలా అందించాలి, ఎటువంటి ఆస్తి నష్టం కలగకుండా ఎలా జాగ్రత్త పడాలి అని అవగాహన సదస్సు కల్పించారు. అదేవిధంగా స్త్రీలు బయట ఒంటరిగా వెళ్లేటప్పుడు గొలుసు దొంగలు పట్ల ఎలా జాగ్రత్త వహించాలని వివరించినారు. నేర నియంత్రణలో సీసీటీవీ కెమెరాలు చాలా ప్రాముఖ్యం వహిస్తాయిని ప్రజలందరూ తప్పనిసరిగా తమ ఇంటికి సీసీ కెమెరాలు అమర్చుకోవాలని, సూచించినారు.

# జర్నలిస్టుల సంక్షేమమే ఫెడరేషన్ లక్ష్యం

- కూటమి ప్రభుత్వానికి దశల వారీగా వినతులు
- అర్హులైన వారికి ఇళ్లస్థలాలు కేటాయించాల్సిందే
- వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం
- జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 20** : రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, ఏపి బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్, ఏపి స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ లు పనిచేస్తున్నాయని జాతీయ జర్నలిస్టుల సంఘం (ఎన్ ఏ జె) కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు.విశాఖ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఏపి ఎన్ జి వో హోమ్ లో సోమవారం వర్కింగ్ జర్నలిస్టుల సభ్యత్వ నమోదు కార్యక్రమానికి గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు, అక్రిడేషన్లు సదుపాయం కల్పించాలని అలాగే ప్రమాధ భీమా పథకాన్ని తిరిగి పునరుద్దరించాలని కూటమి నాయకులకు దశల వారీగా తమ రాష్ట్ర, జాతీయ యూనియన్ లు వినతిపత్రాలు అందజేశాయన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ లకు ఆయా అంశాలకు సంబంధించి తాను కూడా వినతిపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. ఆయా సమస్యలను కూటమి ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని ఎదురు చూస్తున్నామన్నారు.విశాఖ అర్బన్ యూనిట్ అధ్యక్షులు పి.నారాయణ్, ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం నియమించిన అన్ని కమిటీల్లోనూ ప్రభుత్వం పాత్రికేయులకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. అలాగే ఉమ్మడి విశాఖలో గత ఏడాది తమ యూనియన్ లలో సుమారు 800 మంది జర్నలిస్ట్ లు సభ్యులుగా చేరినట్లు చెప్పారు. ఈ సారికూడా తొలుత విశాఖ అర్బన్ యూనిట్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించామని , త్వరలోనే అనకాపల్లి, అల్లూరి జిల్లాల్లో కూడా సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. నిరంతరం జర్నలిస్టుల సంక్షేమానికి తమ వంతు పాటుపడుతున్నామన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం పది రోజుల పాటు కొనసాగుతుందన్నారు. కావున వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ నగర అధ్యక్ష, కార్యదర్శి ఇరోతి ఈశ్వరరావు, కె.మధన్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జగన్ మోహన్, కె.శ్రీనివాసరావుతో ఉపాధ్యక్షులు వై. రామకృష్ణ,టి.కృష్ణమూర్తినాయుడు ఇతర కార్యవర్గ సభ్యులు కె వి శర్మ, రవి శంకర్, చక్రి,, ఎంవీ రాజశేఖర్,బి ఏ నాయుడు,కె. సత్య నారాయణ,బొబ్బర ప్రసాద్,వై..రాజ శేఖర్, శ్రీ లత, కిషోర్, జగన్నాధం,తదితరులంతా పాల్గొన్నారు.

## గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన హెూం మంత్రి వంగలపూడి అనిత



- పోలీస్ స్టేషన్లో సీసీ కెమెరాల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్న హెూం మంత్రి
- రికార్డులను పరిశీలించి,రౌడీ షీటర్ల వివరాలు ఆరా తీసిన మంత్రి

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 20** : రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించాలని పోలీసులకు హెూం మంత్రి సూచిన.గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపాలని పోలీసులను ఆదేశించిన హెూం మంత్రి అనిత.ఛార్జ్ షీటు విషయంలో ఆలస్యం చేయకండి. ట్రాఫిక్,పార్కింగ్ పై దృష్టి సారించండి పోలీస్ స్టేషన్ కు వచ్చిన ప్రజల కష్టం వినండి.ఫిర్యాదుదారులకు ఇబ్బంది లేకుండా త్వరగా ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేసి,ఎఫ్ ఐ ఆర్ కాఫీలను వెంటనే అందజేయండి.ప్రజలతో మాత్రం దురుసగా ప్రవర్తించకండి.వేపగుంట నూతన పోలీస్ స్టేషన్ ఏర్పాటుపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన హెూం మంత్రి అనిత.సింహాచలం ఆలయంలో పోలీస్ ఓట్ పోస్టు ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖ అధికారులకు మంత్రి ఆదేశం.మహిళా కానిస్టేబుల్స్ తో మాట్లాడి,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న హెూం మంత్రి అనిత.

## సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్న హెూం మంత్రి వంగలపూడి అనిత

- ఆలయ మర్యాదలతో హెూంమంత్రికి ఘన స్వాగతం పలికిన అధికారులు
- కప్పస్తంభం ఆలింగనం స్వామివారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం చేసిన పండితులు
- స్వామివారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేసిన అధికారులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 20** : హెూం మంత్రి వంగలపూడి అనిత కామెంట్స్ తెలుగు ప్రజలకు అప్పన్నస్వామి వారి అనుగ్రహం ఉండాలని స్వామివారిని ప్రార్థించాను.విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11, 400 కోట్లు నిధులు కేటాయించడం శుభపరిణామం.గత ప్రభుత్వంలో స్టీల్ ప్లాంట్ పరిస్థితి అయోమయంగా ఉండేది.ఆంధ్రప్రదేశ్ పై కేంద్రం బాధ్యతయుతంగా వ్యవహరిస్తుంది.

ఏపీ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఓట్లు వేశారు.గత ప్రభుత్వంలో విజయసాయిరెడ్డి స్టీల్ ప్లాంట్ పేరుతో పాదయాత్ర చేశారు.వైసిపీ పాలనలో ప్లాంట్ కోసం ఆఖరి రోజు కూడా రాజీనామాలు చేసారు.చంద్రబాబు ఢిల్లి పర్యటన వేరు.జగన్ ఢిల్లి పర్యటన వేరు.చంద్రబాబు డీల్లి వెళ్ళిన ప్రతీసారి కేంద్రం పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తుంది.ఉమ్మిడి విశాఖ జిల్లాలోనే పరిశ్రమలు వస్తున్నాయి. గతంలో దావోస్ పర్యటన అంటే మంత్రులు చలి అనేవారు. ఇప్పుడు దావోస్ పర్యటనతో పెట్టుబడులు వస్తున్నాయి.గంజాయి,డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్నాం.దిశా చట్టం పేరుతో బూచి చూపించారు.ఇప్పుడు పోలీసులు కేసులు త్వరగా పరిష్కరిస్తున్నారు.ఖైదీలకు కూడా శిక్షలు త్వరగా పడుతున్నాయి.

ప్రస్తుతం పోలీసులు వినూత్నంగా ఆలోచన చేస్తున్నారు.ప్రజల దగ్గరికే పోలీసులు వెళ్ళి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారు.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల పరిశీలన



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 20** : స్థానిక 32 వ వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు చొరవ చూపిస్తున్నారు.

ఇందులో భాగంగా కృష్ణా గార్డెన్స్ లో కొనసాగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు కొల్లాప్స్ కావడంతో ఆ మురుగునీరు మంచినీటితో కలవడంతో సమస్యలు వస్తున్నాయని అన్నారు.

ఆ నీరు తాగిన ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యారని చెప్పారు.

కొంతమంది డయేరియా బారిన పడినట్లు వెల్లడించారు.

పగలు రాత్రి అనే తేడా లేకుండా అనారోగ్యం బారిన పడిన వారికి దగ్గరుండి వైద్యం అందజేసినట్లు తెలిపారు.ఇక్కడ నెలకొన్న సమస్యను జీవీఎంసీ కమిషనర్ దృష్టికి అలాగే ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు.

వారు వెంటనే స్పందించడంతో మళ్లీ కృష్ణ గార్డెన్స్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పండ్లను ప్రారంభించడం జరిగిందని చెప్పారు.మరి కొద్ది రోజులలో ఈ పనులు కూడా పూర్తి కానున్నట్లు వెల్లడించారు.

## విశ్వకవి యోగి వేమన జయంతోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 20** : విశ్వకవి యోగివేమన జయంతోత్సవాలు శ్రీ వేమన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు , సౌత్ వంశీకృష్ణ శ్రీనివాస్ ఆర్కే బీచ్ వద్దగల యోగివేమన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగువారి గుండెల్లో వేమన చిరస్మరణీయుడు అన్నారు. వేమన పద్యాలు లోకనీతులని, సామాజిక చైతన్యం కల్పించుటకు,అనేక సామాజిక అంశాలు పద్యాలలో ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నాగిరెడ్డి , పెద్దలు ప్రసాద్ రెడ్డి, వేమన సంక్షేమ సంఘం అధ్యక్షులు మధు కుమార్ ,అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి నాగేశ్వర్ రెడ్డి , కోశాధికారి సంజీవరెడ్డి, పెద్దలుసూర్య ప్రకాష్, పోతన్ రెడ్డి స్థానిక నేతలు ఆత్మలో పాల్గొన్నారు.

# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

## నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 20** : కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుటకు ప్రజలందరూ సహకరించాలని, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు.ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.



# భారతీయ జనతా పార్టీ నగర ఉపాధ్యక్షుడు చొక్కాకుల రాంబాబు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 20 : విశాఖ ఉక్కు– ఆంధ్రుల హక్కు కూటమి ప్రభుత్వంలోని భాగంగా కేంద్ర ప్రభుత్వం 11.400 కోట్ల రూపాయలు ప్యాకేజీ కింద ఇవ్వడం జరిగినది మొదటి విడతగా. ఈ యొక్క ప్యాకేజీకి హోర్నిశలు కష్టపడి కుటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వారి చొరవ మరియు భారతీయ జనతా పార్టీ విశాఖపట్నం జిల్లా నాయకులు అయినటువంటి శైలు డైరెక్టర్ సాగి కాశీ విశ్వనాథరాజు . బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్. ప్రస్తుత శాసనసభ్యులు ఉత్తర నియోజకవర్గం పి విష్ణుకుమార్ రాజు దేశ ప్రధాని నరేంద్ర మోడీ కి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ స్థితిగతుల గురించి విన్నవించడం జరిగినది. ఇదే కాకుండా గతంలో భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పాయ్ గారు వారి ఆధ్వర్యంలో కూడా 10,000 కోట్లు అప్పట్లో ప్యాకేజీ ఇవ్వడం జరిగినది. అంతేకాకుండా విశాఖపట్నం జిల్లాకి సంబంధించిన కేంద్ర ప్రభుత్వ సంస్థలకు భారతీయ జనతా పార్టీ కుటమి ప్రభుత్వంలో ఎన్డీఏ గవర్నమెంట్ ఎన్నోదపాలుగా సహాయ సహకారాలు అందిస్తుఉన్నది. ఇక్కడ అన్ని విధాల సహాయ సహకారాలతో ఎన్డీఏ గవర్నమెంట్ అన్ని విధాల ఆక్సిజన్ ఇస్తూనే ఉన్నది. మాజీ పార్లమెంటు సభ్యులు ప్రస్తుత ఒరిస్సా గవర్నర్ అయినటువంటి కంభంపాటి హరిబాబు ఆయన లోక్సభ సభ్యుడిగా ఉన్నప్పుడు నుండి విశాఖపట్నం పై అభివృద్ధి విషయంలో దృష్టి పెట్టడం జరిగినది. రైల్వే జోన్ విషయంలో కూడానా ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే తొందరగా ఈ యొక్క విషయం పట్టాల పైకి ఎక్కడం జరిగినది. ఇన్ని మంచి పనులు ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ కహోనా పార్టీ వాళ్లు అవగాహన లేని కొంతమంది చోటామోటా ముఠా నాయకులు అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారు. ఇచ్చినటువంటి ప్యాకేజీ ని అభివృద్ధి పనులకు బాట వేసి ఉత్పత్తిని పెంచి విశాఖ స్టీల్ ప్లాంట్ కి సహాయపడుతుందని ఆశిస్తున్నాం.

ఈ యొక్క కార్యక్రమంలో

దశమంతల సుశీల బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు. 37 వార్డ్ మహిళా ప్రెసిడెంట్ జి . రామ తల్లి బిజెపి నాయకులు డి జే ఎస్ కుమార్ సి హెచ్ సంజీవరావు . డెస్సి మొదలగు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# ఏరియా హాస్పటల్ శానిటేషన్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి.....!

- ఎం. బి నర్సారెడ్డి సిఐటియు పట్టణ కన్వీనర్.
- సిఐటియు ఆధ్వర్యంలో ఐటీడీఏ పీవో రాహుల్ కి వినతి పత్రం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు పేషెంట్ కేర్ సెక్యూరిటీ ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు సుమారు 100 మంది కార్మికుల కు గత ఐదు నెలలు గా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో సోమవారం ఐటిడిఏ ప్రజా దర్బార్ లో పీవో రాహుల్ కి సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి మాట్లాడుతూ ఏరియా హాస్పిటల్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతూ అనేకమార్లు సూపర్నెంట్ మరియు డి సి హెచ్ ,పిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరం రోజున అలాగే సంక్రాంతి పండగ సందర్భంగా కూడా వేతనాలు లేక కనీసం పిల్లలకు బట్టలు కొనుక్కొని పండగ జరుపుకునే పరిస్థితి లేక పోయినదని అన్నారు. కార్మికులు పండగ పూట కూడా పస్తులు ఉండాల్సిన పరిస్థితి కాంట్రాక్టర్ కల్పించారని ఆరోపించారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గొప్పలు చెబుతూ అన్ని సమస్యలకు మేము పరిష్కారం చేస్తామని అందరి బకాయిల కు మేము డబ్బులు చెల్లిస్తామని బూటకపు వాగ్దానాలు చేస్తూ కార్మికులను మోసం చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కార్మికుల వేతనాలు మరియు ఇతర సమస్యలను పరిష్కరించాలని లేనియెడల భవిష్యత్తులో జరిగే పరిణామాల కి ప్రభుత్వం మరియు అధికారుల బాధ్యత వహించాలని హెచ్చరించారు. కార్మికుల వినతి పత్రాన్ని స్వీకరించిన ఐటిడిఏ పిఓ బి రాహుల్ మాట్లాడుతూ కార్మికుల వేతనాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న ప్రస్తుత కాంట్రాక్టు ఏజెన్సీని రద్దుచేసి త్వరలోనే కొత్త వారిని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య పరిష్కారం కాకపోతే దీర్ఘకాలిక సమ్మె చేపడతామని నర్సారెడ్డి స్పష్టం చేశారు. ,ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నాగరాజు హాస్పిటల్ యూనియన్ కార్మికులు రమ ,వెంకటరమణ, కుమారి, సరిత, మెహబూబ్, రమణ, కుమారి లు పాల్గొన్నారు

# మధురస్మృతులు... మదిలో మెదిలిన వేళ

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి శ్రీనివాస్ జనవరి20 ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము.. అంటూ 21 ఏళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులంతా ఒకేచోట కలుసుకున్నారు. మధురస్మృతులను నెమరేసుకున్నారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. తారతమ్యాలు లేని లేత వయసులో చదువుతూ స్నేహితులైన వారంతా తంగడపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పూర్తికాగానే ఎటు వారు అటు విడిపోయారు. 21ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకునేసరికి వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇదాంత తంగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం చోటుచేసుకుంది. ఇదే పాఠశాలలో 2003 – 2004 పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో కలుసుకున్నారు. వారంతా ఒకే చోట కలుసుకుని చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.

# పట్టణాభివృద్ధి కి అవిశ్రాంతంగా కృషి చేస్తా.

- వారం వ్యవధిలోనే రూ.8.37కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం.
- నిధుల కేటాయింపులో రాజకీయాలకు తావివ్వను.
- ప్రస్తుత పాలకవర్గానికి గుర్తింపు తెచ్చేందుకే ముమ్మరంగా శంకుస్థాపనలు
- శంకుస్థాపన సభల్లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.
- కొత్తగూడెం మున్సిపాలిటీలో రూ.4.42కోట్ల అభివృద్ధి పనులకు కూనంనేని శంకుస్థాపన



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,కొత్తగూడెం పట్టణ సమగ్రాభివృద్ధి కి , ప్రజలకు కనీస మౌలిక వసతుల కల్పనకు అవిశ్రాంతంగా కృషి చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ లోని పది వార్డుల్లో రూ.4.42కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న 31 అభివృద్ధి పనులకు సోమవారం ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన చేశారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన సభల్లో అయన మాట్లాడారు. ఈ నెల 26న మున్సిపల్ పాలకవర్గం పాలనాకాలం ముగుస్తుండటం తో వారి సేవలకు గుర్తింపు తెచ్చేందుకు ముమ్మరంగా శంకుస్థాపన కార్యక్రమాలు చేపడుతున్నామని, వారం రోజుల వ్యవధిలోనే కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో రూ.8.37 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. అంతర్గత రోడ్లు, డ్రైన్లు, వార్డు ప్రధాన రహదారులు, కమ్యూనిటీ హాళ్లు, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు, ఎంపవర్మెంట్ సెంటర్లు, కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పట్టణంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిస్కారం చూపేందుకు, ప్రధాన రహదారి లో పార్కింగ్ స్థలాల, సెంట్రల్ లైటింగ్, సిసి కెమెరాల ఏర్పాటపై చర్యలు చేపట్టామని, త్వరలో నగరంగా ఆవిష్కరించ బడుతున్న కొత్తగూడెం ను అభివృద్ధి, సౌకర్యాల కల్పనలో ప్రధాన నగరాల సరసన చేరుస్తామన్నారు. శంకుస్థాపన పూర్తయిన అభివృద్ధి పనులను నాణ్యతగా చేపట్టేందుకు అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, ఎలాంటి అవినీతి జరిగిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, తహసీల్దార్ పుల్లయ్య, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, డీఈ రవికుమార్, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, అనిల్, పరమేష్ యాదవ్, లక్ష్మణ్, నేరెళ్ల సమైక్య, కోలాపూరి ధర్మరాజు, కె సుజాత, భీమా శ్రీవల్లి, బండి నర్సింహారావు, దుర్గ, భూక్యా శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, జి వీరాస్వామి, కందుల భాస్కర్, మునిగడప వెంకటేశ్వర్ రావు, పిడుగు శ్రీనివాస్, ముడెత్తుల శ్రీనివాస్, విజయ్, పద్మ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, యూసుఫ్, ఫహీమ్, సుధాకర్, జహీర్, వుల్లోజు వెంకట్, పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# వంశీకృష్ణ శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసిన విశాఖ ఓల్డ్ మోటార్ పార్ట్స్ స్కూటర్ మరియు స్క్రాప్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) జనవరి 20 : 35వ వార్డు గాజుల వీధి లో గల విశాఖ ఓల్డ్ మోటార్ పార్ట్స్ స్కూటర్ మరియు స్క్రాప్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యకలాపాలకు భవన నిర్మాణం కొరకు అవకాశం కల్పించాలని కోరారు .అదే విధంగా త్వరలో జరిగే యునియిన్ సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఎమ్మెల్యే ని కోరారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించి యూనియన్ ఆఫీస్ కు కార్యాలయం ఏర్పాటు సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రహ్మాన్, యూనియన్ కార్యదర్శి సలాం అబ్దుల్ సలాం , కార్యవర్గ సభ్యులు, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి.

ఎం.వి.ఐ సంఘం వెంకట పుల్లయ్య.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం రవాణా శాఖ యూనిట్ ఆఫీస్ భద్రాచలం కార్యాలయంలో. లెర్నర్ లైసెన్స్, డ్రైవింగ్ లైసెన్స్, మోటార్ సైకిల్ రిజిస్ట్రేషన్, ఆటో రిజిస్ట్రేషన్ మరియు ఫిట్నెస్ కు వచ్చిన వాహన దారులకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై రవాణా శాఖ అధికారి సంఘం వెంకట పుల్లయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండడం, సెల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్ట్ డ్రైవింగ్, మూల మలుపుల వద్ద నిదానంగా వెళ్లడం హారన్ కొట్టడం రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు ముందురోజు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలంల లో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వాహనదారులకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. ఈ క్రమంలో కార్యాలయం కు వచ్చిన వారితో నియమ నిబంధనలు పాటిస్తాను అనే ప్రతిజ్ఞ కూడా ప్రతి ఒక్కరితో చేయించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, తేదీ జనవరి 1 నుండి 31, వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ సంఘం వెంకట పుల్లయ్య అన్నారు.

# సింగరేణి నిర్వహించే రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రైవేట్ పాఠశాలలు భాగస్వాములు కావాలి.



ఎస్ఓ టు జీఎం డి శ్యామ్ సుందర్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జనవరి 20,సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీన పివి కాలనీ భద్రాద్రి స్టేడియం నందు నిర్వహించబడే 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని మణుగూరు పట్టణ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో సోమవారం జనరల్ మేనేజర్ కార్యాలయం లోని సమావేశ మందిరం లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశంలో ఎస్ఓ టు జీఎం డి శ్యామ్ సుందర్ ప్రైవేట్ పాఠశాలల బాధ్యుల తో మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో సింగరేణి యాజమాన్యం నిర్వహించే అనేక కార్యక్రమాల్లో ప్రైవేట్ పాఠశాలలు భాగస్వాములు కావడం ఆనవాయితీగా కొనసాగుతుంది. అదే తీరున 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నిర్వహించబడే సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ తమ పాఠశాలల నందు చక్కటి నృత్యాలు ప్రదర్శించుటకు ఆహ్వానిస్తున్నాము. ఈ ప్రదర్శనలో భాగంగా దేశ భక్తి, జానపద నృత్యాలు, చిన్నారుల చే ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు, అలాగే మార్చ్ పాస్ట్ పోటీలు కూడా నిర్వహించ బడును. పోటీలలో చక్కని టాలెంట్ ప్రదర్శించి గెలుపొందిన ఆయా పాఠశాల విద్యార్థులకు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం కూడా చేయబడును. కావున, రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం లో సింగరేణి యాజమాన్యంతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కూడా భాగస్వాములు కావాలని కోరడం జరిగిందని అందుకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కూడా సానుకూలంగా స్పందించారని అధికార ప్రతినిధి, డిజిఎం(పర్సనల్) ఎస్ రమేష్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఏజిఎం(సివిల్) డి వెంకటేశ్వర్లు, ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, వి రామేశ్వర రావు , సింగరేణి పాటశాల, ఎక్సలెంట్ హై స్కూల్, మాంటిసోరి హై స్కూల్, హోలీ ఫ్యామిలీ, రాధిక కాన్సెప్ట్ స్కూల్, బాల వెలుగు,తదితర పాఠశాలల ఉపాధ్యాయులు, అస్సిస్టెంట్ స్పోర్ట్స్ సుపర్వైజర్ జాన్ వెస్లీ, తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నారు

# వేములకొండ నుండి మచ్చ గురి గుట్ట వైపు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి యాదగిరిగుట్ట యాదగిరి డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేత.

సీ కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 20. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి పాలు పూల .రాములు గౌడ్ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.

యాదగిరిగుట్ట టు వలిగొండ నుండి మత్స్యగిరి గుట్టకు వయా వెంకటాపురం వేములకొండ గ్రామాలకు నుండి యాదగిరిగుట్ట కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వెంకటాపురం



మరియు వేములకొండ గ్రామస్తులు కోరినారు..

# రుణమాఫీ అయిన రైతులు తిరిగి రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలి

రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,4 వ విడత రుణమాఫీ అయిన రైతులు దరఖాస్తు చేసుకొని, తిరిగి రుణాలు పొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్, పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం పాల్వంచ సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సొసైటీ నుండి 4 వ విడత రుణమాఫీ క్రింద 99 మంది రైతులకు 35 లక్షల రుణమాఫీ అయిందనీ, తిరిగి వారు దరఖాస్తు చేసుకుంటే వారికి అదే పైకము రుణముగా ఇవ్వబడుతుందన్నారు. రైతులు లిసకాలంలో రుణాలు రెన్యూవల్ చేసుకొని 7 శాతం వడ్డీని వినియోగించుకోవాలని అన్నారు. సొసైటీ ద్వారా ఎం ఆర్ పి ధరలకే ఎరువులు పంపిణి చేస్తున్నామన్నారు. త్వరలోనే సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు నిలిపి వేయనున్నామన్నారు. రైతులకు సొసైటీ ద్వారా చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామమోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, సామా జనార్దన్ రెడ్డి, జరబన సీతారాంబాబు, యర్రంశెట్టి మధుసూధనరావు, మైనేని వెంకటేశ్వరరావు, భూక్యా కిషన్, సొసైటీ సీ ఈ ఓ జి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో ఏటీఎం పాయింటు ప్రారంభోత్సవం.



**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 20.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని.
రాజీవ్ గాంధీ చౌరస్తా దగ్గర ఏటీఎంను.
కంపెనీ ఎంప్లాయిస్ గోడుమాల రాజశేఖర్ మరియు జర్కోని కిరణ్ సమక్షంలో.
స్థానిక ఎస్సై యుగేందర్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఏటీఎం అడ్వైజర్ మాట్లాడుతూ ఉచిత ఏటీఎం సేవలు అన్ని బ్యాంకు కార్డులపై.
ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం కొనసాగుతుందని, ఏటీఎం ద్వారా, 100 రూపాయలు, 200 రూపాయల నోట్లు అందుబాటులో ఉన్నాయని.
వలిగొండ మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని.
ఏమైనా కస్టమర్లకు ఇబ్బందులు ఉంటే.
బ్రాంచ్ మెయింటెనెన్స్, ఐటిపాముల ప్రభాకర్ ను కలవాలని ఏదైనా సమస్య ఉంటే కంప్లైంట్ ఇవ్వవచ్చుని మాట్లాడినారు. మండల నాయకులు వెంకట పాపిరెడ్డి వంగాల అశోకుగౌడ్ సాయిని యాదగిరి, కొండూరు భాస్కర్,బిక్షపతి బాలరాజు మల్లేశం రాజు పాల్గొన్నారు.

## మెడికల్ ఇన్వాలిడేషన్, మరణించిన కార్మికుల వారసులకు కారుణ్య నియామక పత్రాల అందజేత.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేషన్ మరియు మరణించిన కార్మికుల అర్హత కలిగిన డిపెండెంట్ల కు కారుణ్య నియామకాల కొరకు ధరఖాస్తు చేసుకున్న కార్మికుల పిల్లలకు కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు కారుణ్య నియామక పత్రాల అందజేశారు.
ఈ సందర్భంగా జిఎం సంస్థ సి, ఎండి ఆదేశాల మేరకు 2018 సంవత్సరము నుండి కారుణ్య నియామకాల ను జరుగుతున్నవి ప్రస్తుతం ఈ నెలలో "08" మందికి కారుణ్య నియామకాల పత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇచ్చిన ఈ అవకాశాన్ని శ్రద్ధగా క్రమశిక్షణతో నాగాలు లేకుండా పని చేసి సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని రానున్న కాలంలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉద్యోగాలను పొందాలని ఆకాంక్షించారు. కారుణ్య నియామక ప్రక్రియ ప్రారంభం అయిన అప్పటి నుండి వరకు కొత్తగూడెం ఏరియాలో 622 మందికి కారుణ్య నియామక పత్రాలు అందచేశామని వారు కంపనిలో బదిలీ వర్కర్ లాగ నియమకాము అయ్యి కంపనీ నిర్వహించిన అంతర్గత పరీక్షలలో అర్హత సాధించిన వారు ప్రమోషన్ పొంది వివిధ పోస్టులలో పని చేస్తున్నారని అన్నారు మరీ ముఖ్యంగా డిపెండెంట్ ఉద్యోగమును పొందిన వారసులు వారి తల్లిదండ్రులకు కృతజ్ఞులై ఉండాలన్నారు.
ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, ఎస్ఓటు జిఎం జి.వి కోటిరెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎం. మురళి, యూనియన్ ప్రతినిధులు, ఇతర సిబ్బంది మరియు ఉద్యోగ నియామక పత్రాలు అందుకొనుట కొరకు వచ్చిన అభ్యర్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట టు వలిగొండ మరియు వెంకటాపురం వేములకొండ నుండి మచ్చ గురి గుట్ట వైపు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలి.

యాదగిరిగుట్ట. డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేత.



**సీ కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 20.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులి పాలు పూల .రాములు గౌడ్ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ శ్రీనివాస్ గౌడ్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.
యాదగిరిగుట్ట టు వలిగొండ నుండి మత్స్యగిరి గుట్టకు వయా వెంకటాపురం వేములకొండ గ్రామాలకు నుండి యాదగిరిగుట్ట కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వెంకటాపురం మరియు వేములకొండ గ్రామస్తులు కోరినారు..

# గ్రామసభల ను విజయవతంగా నిర్వహించాలి...

- ప్రజాభిప్రాయం మేరకు, ప్రజల సమ్మతితో గ్రామసభలు.
- గ్రామ సభలలో సంక్షేమ పథకాలు అర్హుల పూర్తి జాబితా ప్రదర్శించాలి..
- చిట్టచివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందాలి, ఇది నిరంతర ప్రక్రియ...
- గ్రామ సభలలో సంక్షేమ పథకాల దరఖాస్తులు స్వీకరించడానికి ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చెయ్యాలి..
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 20,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26 నుంచి అందించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్ల సంక్షేమ పథకాల అమలులో భాగంగా రేపటినుండి నుండి 24 వరకు నిర్వహించు గ్రామ సభలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి జిల్లాలోని ఆర్డీవోలు,తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవో లు,ఎంపీఓ లు, పంచాయతీ సెక్రటరీలు మరియు సంబంధిత అధికారులతో గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి, గ్రామసభల నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యల పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రేపటినుండి నిర్వహించు గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభల నిర్వహణ ఈ వార్డులో ఏ రోజు గ్రామ సభలో నిర్వహించేది ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలన్నారు. గ్రామసభల నిర్వహణకు టెంట్లు, మైక్ సెట్ లు, త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజాభిప్రాయం మేరకు ప్రజల సమ్మతితో గ్రామసభలు నిర్వహించాలన్నారు. గ్రామసభలు నిర్వహించు గ్రామపంచాయతీ సెక్రటరీల కు తగిన అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో సంక్షేమ పథకాల పట్ల ప్రజల సందేహాలను అధికారులు నివృత్తి చేయాలన్నారు. గ్రామ సభలకు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాలు గురించి అవగాహన కల్పించేందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. సంక్షేమ పథకాల అర్హుల పూర్తి జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలని అన్నారు.

చాలా సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ దరఖాస్తులు మరియు ఇంటింటి కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వమే కొత్త రేషన్ కార్డు మంజూరు చేయుటకు గాను విడుదల చేసిన అర్హుల జాబితాను గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డు అందుతుందని, జాబితాలో పేరు రాని అర్హుల వద్దనుండి దరఖాస్తులను తీసుకునేందుకు వీలుగా గ్రామసభలలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ సేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితా మరియు మార్పులు చేర్పులు కోసం దరఖాస్తు చేసుకున్న జాబితాను కూడా గ్రామ సభలలో ప్రదర్శించాలన్నారు. చిట్ట చివరి అర్హుల వరకు సంక్షేమ పథకాలు అందేలా తగిన చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకాల అమలు అనేది నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలిపారు.

గ్రామ సభలలో నాలుగు సంక్షేమ పథకాలకు వచ్చినటువంటి దరఖాస్తుల వివరాలను, మరియు గ్రామసభ తీర్మానాలను నిర్దేశిత పట్టిక ద్వారా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పౌరసరఫరాల అధికారి రుక్మిణి, పిడి హౌసింగ్ శంకర్, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఏవో రమాదేవి మరియు వ్యవసాయ శాఖ ఏ డి లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సర్వేనెంబర్ 704 మరియు 706 ప్రభుత్వ స్థలంలో క్రీడామైదానం ఏర్పాటు చేయాలి

**బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ విజయేంద్ర రెడ్డి కి వినతిపత్రం**



**సీ కే న్యూస్** రాష్ట్ర ఓబిసి మోర్చా మరియు బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని ప్రజాదర్బార్ లో అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి గారిని కలిసి జవహర్ నగర్ లో ప్రభుత్వ సర్వే నెం అయిన 704 %ఱ% 706 ప్రభుత్వ స్థలంలో క్రీడా మైదానం కోసం కేటాయించిన 5 ఎకరాల స్థలానికి వెంటనే కట్టుదిట్టమైన భద్రత పరమైన ఫెన్సింగ్ బౌండ్రిని ఏర్పాటు చేసి, తొలగించిన క్రీడా మైదాన బోర్డును ఏర్పాటు చేయాలని, ప్లే గ్రౌండ్ అభివృద్ధి చేసి యువ క్రీడాకారులకు.ఉపయోగపడేలా చేయాలని ప్రజాదర్బాల్లో వినతిపత్రం.ఇవ్వడం.జరిగింది.అడిషనల్ కలెక్టర్ అయిన విజయేందర్ రెడ్డి గారు సానుకూలంగా స్పందించి మీరు వెంటనే ఆ క్రీడా మైదాన స్థలాన్ని ఆటలు ఆడే విధంగా ఉపయోగించుకోవాలని , ఎవరైనా వచ్చి అభ్యంతరం తెలియజేస్తే మాకు రెవెన్యూ అధికారులకు.తెలియజేయాలని చెప్పడం జరిగింది.జవహర్ నగర్ లోని ప్రభుత్వం సర్వేనెంబర్ 704, మరియు 706 ఆట స్థలం కోసం కేటాయించి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం సూచిక బోర్డు మాయం చేసిన విషయంలో తక్షణమే విచారణ చేపట్టి కారకులను శిక్షించి క్రీడ స్థలాన్ని కాపాడలని గత 2020 సంవత్సరంలో జవహర్ నగర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఇదే ఆట స్థలం విషయంలో పలుమార్లు అప్పటి కలెక్టర్ వాసం వెంకటేశ్వర్లు గారికి మరియు అప్పటి తాసిల్దార్ గౌతం కుమార్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2020లో 5 ఎకరాల స్థలాన్ని కేటాయించగా టిఆర్ఎస్ అధికార పార్టీ నాయకులు మరియు అధికారులు నిర్లక్ష్యం వల్ల ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదు అదే కేటాయించిన స్థలంలో క్రీడా మైదానం సూచిక బోర్డులు సైతం మాయం చేశారు. మరియు అక్కడ దర్గాగా నిర్మాణాలు ఏర్పాటు చేస్తున్నారు.30 సంవత్సరాలుగా 6000 పైచిలుకు ఎకరాల్లో దాదాపు 3 లక్షల జనాభా నివసించే జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇప్పటివరకు కనీసం ఒక పార్కు మరియు ఆటస్థలం లేకపోవడం అత్యంత దారుణం అందున ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన స్థలాన్ని కూడా అభివృద్ధి చేయలేక కనీసం కాపాడలేని ఏమాత్రం చిత్తశుద్ధి లేని ఇక్కడ రాజకీయ వ్యవస్థ మరియు అధికార వ్యవస్థ ఉండడం నిజంగా సిగ్గుచేటుఈ విషయంలో అధికార ప్రభుత్వం బాధ్యత వహించి తక్షణమే స్పందించి సమగ్రమైన విచారణ జరిపించి ఐదు ఎకరాల క్రీడా స్థలాన్ని కాపాడే విధంగా తగు చర్యలు తీసు కోవాలని లేని ఎడల రాష్ట్ర బిజెపి ఓబీసీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మార్చ్ రంగుల శంకర్ నేత, ముత్యం సుజాత రాష్ట్ర ఎస్సీ మోర్చా సెక్రటరీ, లక్ష్మీ రెడ్డి జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మహిళా అధ్యక్షురాలు, మహేష్ గౌడ్ సెక్రటరీ, కే శివ కేశవ్ బిజెపి మాజీ వైస్ ప్రెసిడెంట్, శ్రీనివాస్ గౌడ్, రాహుల్ సింగ్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్, నోముల సాయినాథ్, బాలకృష్ణ, భాను ప్రకాష్ బీజేవైఎం వైస్ ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీరంగనాథుని దర్శించుకున్న :

- రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్.....



**శ్రీరంగాపురం మండలం జనవరి/20(సి కె న్యూస్ )**వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక స్వామి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ రాష్ట్ర అధ్యక్షులు రాచమల్ల సిద్దేశ్వర్,
అనంతరం వారు ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడుతూ రాన్నున పంచాయతీ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త కలిసికాటుగా పనిచేసి గెలిపించాలని కోరారు. ప్రజాపాలన లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకొని వెళ్ళాలని సూచించారు. కష్టపడ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు గుర్తింపు ఉంటుంది అని తెలియజేశారు.బి
వారితో పాటు వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎం రాజేంద్రప్రసాద్ యాదవ్ , వనపర్తి జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షులు బి రాములు యాదవ్, పెబ్బేర్ టౌన్ అధ్యక్షుడు కారుపాకుల వెంకటరాములు, కొత్తకోట మండల అధ్యక్షుడు బీచుపల్లి, పానగల్ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు, శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షుడు కుమ్మరి గోవిందు, కంబలాపూర్ మాజీ ఎంపిటిసి ఎల్ల స్వామి, మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్,మండల రైతు కమిటీ అధ్యక్షుడు రాముడు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాసులు, పట్టణ వైస్ ప్రెసిడెంట్ రామరాజు,మాజీ వార్డ్ మెంబర్ గంగన్న, మండల సోషల్ మీడియా సోప్పరి రమేష్, మాజీ ఉపసర్పంచ్ మహేష్ గౌడ్, మాజీ వార్డ్ మెంబర్ అంజి,సోప్పరి బీసన్న, గ్యాలన్న, నాసోంపల్లి ఈశ్వర్, భీమన్న, ఆనంద్, శ్రీనివాసులు, వెంకటాపూర్ ఎస్టి సెల్ రఘు, జానంపేట ఇమ్రాన్, నగరాల శివ నారాయణ,పెబ్బేర్ మండల ఎన్ఎస్ఓఐ అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారుబి

# క్రీడల ద్వారా సమిష్టితత్వం, పోరాట స్ఫూర్తి అలవడతాయి

**క్రీడలు వ్యక్తుల మానసిక, శారీరక వికాసానికి ఎంతో అవసరం: సీపీ సుధీర్ బాబు ఐపీఎస్**

**సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైన ఆరవ ఎడిషన్ రాచకొండ పోలీస్ స్పోర్ట్స్ మీట్- 2025**

**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్**
క్రీడలు వ్యక్తుల మానసిక వికాసానికి మరియు శారీరక వికాసానికి తోడ్పడుతాయని రాచకొండ కమిషనర్ శ్రీ సుధీర్ బాబు ఐపీఎస్ పేర్కొన్నారు. ఈరోజు సరూర్ నగర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైన ఆరవ రాచకొండ పోలీస్ కమిషనరేట్ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథి కమిషనర్ గారు మాట్లాడుతూ క్రీడలు మన జీవితంలో ముఖ్య భాగమని, వివిధ రకాల మానసిక శారీరక ఒత్తిడులను అధిగమించడానికి క్రీడలు ఎంతో ఉపకరిస్తాయని పేర్కొన్నారు. రాచకొండ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, గరిష్ఠ శిక్షారేటు సాధిస్తూ గొప్పగా పని చేస్తున్నారని, వారికి విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడులను మరియు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొందేలా మరియు నూతనత్తేజంతో తమ విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామన్నారు.
ఈ క్రీడా పోటీల ద్వారా వివిధ పోలీస్ విభాగాల మధ్య సుహృద్భావ వాతావరణం మరియు సమిష్టితత్వం ఏర్పడుతుందన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో అన్ని రకాల ప్రధాన క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహిస్తామని, గెలుపోటముల కంటే పోరాటమే ధ్యేయంగా క్రీడల్లో పాల్గొనాలని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పోలీసు సిబ్బంది జట్లు మాత్రమే కాక మినిస్టీరియల్ సిబ్బందికి కూడా ఒక ప్రత్యేక జట్టు ఉంటుందని, అన్ని జట్లూ క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని, ఆటల్లో ఎటువంటి అవకతవకలకు పాల్పడకూడదని సూచించారు. ప్రతి ఏటా క్రమం తప్పకుండా పోటీలు నిర్వహిస్తామని, రాచకొండ పరిధిలో పనిచేస్తున్న అన్ని పోలీసు విభాగాల సిబ్బంది మరియు మినిస్టీరియల్ సిబ్బంది కూడా ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో డిసిపి యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్,




డిసిపి ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపిఎస్, డిసిపి మల్కాజ్గిరి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, డిసిపి మహేశ్వరం సునీత రెడ్డి, డిసిపి ఎస్ఓటి 1 రమణారెడ్డి, డిసిపి ఎస్ఓటి 2 మురళీధర్, డీసీపీ ట్రాఫిక్ శ్రీనివాస్, డిసిపి అడ్మిన్ ఇందిరా, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డిసిపి ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, ఏసీపీ ఐటీ సెల్ నరేందర్ గౌడ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో న్యూ మణికంఠ స్టేషనరీ జనరల్ స్టోర్ ప్రారంభం.

స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించినారు.

షాపు ఓనర్ కులిపే మల్లేశం.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 20.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో. న్యూ మణికంఠ స్టేషనరీ అండ్ జనరల్ స్టోర్ బుక్స్ షాపు ప్రారంభోత్సవం. ముఖ్య అతిథులు స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించినారు.

షాపు ఓనర్ ఉలిపే మల్లేశం కవిత మాట్లాడుతూ. మా షాపులో సరసమైన ధరలకు, స్కూల్ విద్యార్థులకు, కాలేజీ విద్యార్థులకు, నోట్ బుక్స్ లు, స్కూల్ బ్యాగులు,కాలేజీ బ్యాగులు,స్టడీ మెటీరియల్స్,స్పోర్ట్స్ మెటీరియల్, ఆఫీసు మెటీరియల్స్, నాణ్యమైన వస్తువులు హెూల్సేల్ రేటుకు అమ్మబడునని షాపు ఓనర్ మాట్లాడినారు. మండల నాయకులు జిల్లా నాయకులు, కురుమ సంఘం అధ్యక్షులు కూనపురి శంకర్, సాయిని యాదగిరి ఎమ్మె లింగయ్య కొమురయ్య,నాతాల గూడెం గ్రామస్తులు జట్ట నరసింహ ఎమ్మే లక్ష్మయ్య ఉల్లిపే కృష్ణ నారి మల్లేశం బాలం నరసింహ మోటి నరసింహ పల్సం వెంకటేష్ రాజయ్య పాల్గొన్నారు.



# చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయస్వామి గుడి వద్ద అన్న ప్రసాదం కోసం ఒక ట్రాక్టర్ కట్టెలు బహుమతి గా ఇవ్వడం జరిగింది

ఇచ్చినవారు నాగులపల్లి గ్రామానికి చెందిన గాడిగేల నర్సింలు గౌడ్ ఆర్మీ



**సి కే న్యూస్ షాద్ నగర్ : జనవరి 20 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో సోలిపూర్ శ్రీ చౌడమ్మ గుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రతి శనివారం రోజు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నది. అందులో భాగంగా అక్కడ అన్న ప్రసాదం వండటానికి ఒక ట్రాక్టర్ కట్టెలను నాగులపల్లి గ్రామ వాస్తవ్యులు గడిగెల నరసింహులు గౌడ్ ఇవ్వడం జరిగింది. ప్రతివారం నిర్వహించి ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు ఏదో ఒక రకంగా తమవంతు కృషి చేయాలని వారు కోరారు.వీరికి 6 వ వార్డు కౌన్సిలర్ లత శ్రీ శ్రీశైలం గౌడ్. ధన్యవాదాలు తెలియజేశారు...

# షాద్ నగర్ గ్రేట్ 1గ్రంథాలయ జాయింట్ ట్రెజరర్ గా ఎన్నికైన కత్తి చంద్రశేఖర్ అప్పకు ఘన సన్మానం



**సి కే న్యూస్ షాద్ నగర్ :జనవరి 20:** షాద్ నగర్ గ్రేడ్1గ్రంథాలయ జాయింట్ ట్రెజరర్ గా ఎన్నికైన కత్తి చంద్రశేఖర్ అప్పను వారీ స్వగృహంలో మహమ్మద్ మహమూద్ టి డి పి, నాగిల్ల వెంకటేశ్,డాక్టర్ రవి, శివకుమార్ ఘనంగా సన్మానించడం జరిగిందీ.

# ఖమ్మం కమిషనరేట్లో పట్టుబడిన 216 కిలోల గంజాయి దహనం



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నేతృత్వంలో సోమవారం శాస్త్రీయ పద్ధతిలో దహనం చేశారు.

ఖమ్మం పోలీస్ కమిషనరేట్లోని వివిధ పోలీస్ స్టేషన్లలో పట్టుబడిన, సీజ్ చేసిన 216 కిలోల ఎండు గంజాయిని అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, టాస్క్ ఫోర్స్ ఏసీపీ రవి పర్యవేక్షణలో ఖమ్మం జిల్లా తల్లాడ మండలం గోపాల్‌పేట గ్రామంలో ఉన్న ఏడబ్ల్యూఎం కన్సల్టెన్సీ బైయో వెస్టేజ్ బర్నింగ్ ప్లాంట్ లో దహనం చేశారు.

ఖమ్మం త్రీ టౌన్ , ఖమ్మం ఖానాపురం హావేలి,, వేంసూరు, వి.యం.బంజారా, వైరా , ఎర్రుపాలెం ,మధిర ,బోనకల్లు, కారేపల్లి, ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన 18 కేసుల్లో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలు జరిపిన నేరస్థులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు అడిషనల్ డిసీపీ తెలిపారు. జిల్లా పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయి సరకును కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల గెజిట్ నోటిఫికేషన్ల ఆధారంగా పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు నిర్వీర్యం చేశామన్నారు.

కార్యక్రమంలో సీసీఆర్బీ సిఐ స్వామి, తల్లాడ ఎస్సై కొండలరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కుసుమహరనాథ 80వ ఆనంద మేలోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు ధారా రమేష్



**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 20,** శ్రీ కుసుమహరనాథ 80వ ఆనంద మేళోత్సవంలో భాగంగా మూడో రోజు ఉదయం నుండి శ్రీ కుసుమహరనాధులకు ప్రత్యేక పూజాలు, మహిళా సోదరీమణుల చేత కుంకుమ పూజలు, సంకీర్తనలు, వివిధ పూజ కార్యక్రమాలు కమిటీ వారు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా నేడు ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు ధారా రమేష్, ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ ఈ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం కమిటీ వారు స్వామివారి తీర్థ, ప్రసాదలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ధారా రమేష్ మాట్లాడుతూ శ్రీ కుసుమహరనాథ ఆనందమేలోత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించడం ఆనందదాయకమని, ఈ ఉత్సవాల ద్వారా ప్రజల యందు భక్తి భావన మరియు ఐక్యత పెంపొందుతుందని పేర్కొంటూ నిర్వాహకులకు అభినందించారు. అతి త్వరలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ భవనాన్ని నిర్మించబోతున్నామని తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో ఉన్నటువంటి ఆర్యవైశ్య సంఘం కుటుంబ సభ్యులకు ఎటువంటి కష్టం వచ్చిన వారికి నా యొక్క సహాయ, సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. పేద ఆర్యవైశ్యులకు విద్య, వైద్య పరంగా ఆర్థిక సాయం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో

ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ మండల, పట్టణ, యువజన సంఘం అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, నరేంద్రుల అను, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, గందె సురేష్, గోరంట్ల విజయకుమార్, సైఫా రాజశేఖర్, తల్లాడ సాయి, పుల్లూరు సతీష్, నాగేశ్వరరావు, మేడ రాకేష్, తాటిపల్లి సుబ్బారావు, వాసవి క్లబ్ అధ్యక్షుడు భోనగిరి రవి కిరణ్ , సత్య ఒదర్, నాగరాజు, లక్ష్మణరావు, ఉపేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరూరు నుండి అప్పిరెడ్డిపల్లికి వెళ్లే బీటీ రోడ్డును మరమ్మతు చెయ్యాలి.

మండల నాయకులు బండారు మైపాల్ రెడ్డి.

కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 20.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరూరు గ్రామం నుండి అప్పిరెడ్డిపల్లికి వెళ్లే బీటీ రోడ్డు గుంతలమయం రోడ్డు అద్వాన పరిస్థితి ఉన్నందున ప్రయాణికులకు బ్యాంకుకు వచ్చే అధికారులకు కస్టమర్లకు ఇబ్బందిగా ఏర్పడుతుంది కెనరా బ్యాంకు కు రావాలంటే చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు దయచేసి ఎమ్మెల్యే కుంబం అనిల్ కుమార్ రెడ్డి.

రోడ్డును మరమ్మతులు చేయవలసిందిగా కోరుతున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారు నరసింహారెడ్డి జినుకల మల్లేశం మాజీ సర్పంచ్ చెమ్మయ్య ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు కనకాచారి పాల్గొన్నారు.



# బొగ్గు టిప్పర్ డ్రైవర్లకు లాభాల్లో వాటా ఇవ్వాలి

- ముఖ్యమంత్రి హామీ ప్రకారం ఆటో జీప్ క్యాబ్, డ్రైవర్లకు 12 వేల రూపాయలు ఇవ్వాలి
- టీ యూ సి ఐ
- జెండా ఆవిష్కరించిన రాష్ట్ర కార్యదర్శి పాయం వెంకన్న






**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,జనవరి 20:** టేకులపల్లి ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్, టి యుసిఐ జిల్లా ప్రథమ మహాసభ టేకులపల్లి సెంటర్లో జరుపల సుందర్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ప్రారంభో ఉపన్యాసం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో పనిచేస్తున్నటువంటి ఆటో మోటార్ జీప్, క్యాబ్ టాక్సీ మ్యాజిక్ తదితర రంగాల డ్రైవర్లు దుర్భరమైన జీవితం గడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వాలు గద్దెనెక్కేముందు అనేక వాగ్దానాలు చేస్తున్నారన్నారు. గద్దెనెక్కిన తర్వాత ఎవరు కార్మికులు ప్రజలు కోసం మాట్లాడేటటువంటి పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మోటార్ సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. డ్రైవర్ల పోరాటాలకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ అండగా ఉంటుందని అన్నారు. టి యు సి ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ ఆటో మోటార్ రంగాలు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆటో క్యాబ్ జీబ్ మోటర్ తదితర రంగాలు ప్యాసింజర్ ఎక్కక డ్రైవర్ల కుటుంబాలు పస్తులు ఉంటున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి గారి హామీ ప్రకారం డ్రైవర్లకు ప్రకటించిన 12,000 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

సభ ప్రారంభానికి ముందు యూనియన్ జెండాను పాయం వెంకన్న ఆవిష్కరించారు. టియుసిఐ జిల్లా ఆఫీస్ బేరర్స్, గోనెల రమేష్, గోపాలరావు, పి సతీష్

జిల్లా నాయకులు చంద్రశేఖర్ వేల్పుల రమేష్, పిల్లి రాజేష్ దనసరి రాజేష్, టేకులపల్లి బ్రాంచ్ కార్యదర్శి గుగులోత్ మదర్ సీనియర్ డ్రైవర్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా కే బోలో కార్యక్రమంలో యువత పెద్ద ఎత్తున పాల్గొనండి

జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్

**సికె న్యూస్ ప్రతినిధి** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ భవన్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా కే బోలో సీజన్-5 కార్యక్రమంపై పత్రికా సమావేశం నిర్వహించారు,ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం నౌకరి దో - నిషా నహీ అనే ప్రధాన నినాదంతో దేశ వ్యాప్తంగా నివసిస్తున్నట్లు తెలిపారు, కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న యువత వ్యతిరేక విధానాలను ఎండగట్టాలనే ప్రధాన ఉద్దేశ్యంతో బిజెపి పార్టీ 2014 లో దేశంలో అధికారంలోకి వచ్చేందుకు చేసిన ప్రధాన వాగ్దానం ప్రతి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అనే హామీ, కానీ నేటి వరకు ఎలాంటి నరేంద్ర మోడీ, కేంద్ర ప్రభుత్వం ఈ హామీ అమలు చేయడంలో విఫలం చెందారు,దేశానికి వెన్నుముక అయినటువంటి యువత నేడు ఉద్యోగ,ఉపాధి కల్పన లేక మత్తు భారిన పడుతున్నారు అని అన్నారు. మత్తు బారిన పడిన యువత నేరాలకు పాల్పడి దేశంలో 60% యువకులు వివిధ కేసులలో కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడుతున్నారు, వీటన్నిటిని బీజేపీ ప్రభుత్వానికి వ్యవహరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలే కారణం అని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో పాల్గొనే వారు %ఇ్ర్ఘ ్కజ ాబాజూజూ% లో యంగ్ ఇండియా కి బోలో సీజన్-5 లో తమ యొక్క అభిప్రాయం 1 (ఒక) నిమిషం వీడియో రూపంలో చక్కగా వివరించాలి, ఆ వీడియోను %ఔ్ర్ఘ ్కజ ాబాజూజూ% లో అప్లోడ్ చేసిన తమ పేరు చిరునామా నమోదు చేసుకోవాలని తెలిపారు. తద్వారా మీ సందేశాన్ని పరిశీలించి బహుమతులతో పాటు యూత్ కాంగ్రెస్ స్పోక్స్ పర్సన్ గా నియమించడం జరుగుతుంది అని తెలిపారు.

ఈ యంగ్ ఇండియా కే బోలో కార్యక్రమం రాష్ట్ర స్థాయిలో, జాతియ స్థాయిలో ఎంపిక చేస్తారు అని అన్నారు, ఎవరైతే యువత సమస్యలు, కేంద్ర ప్రభుత్వం అవలంబించే యువజన వ్యతిరేక విధానాలపై చక్కటి సందేశం వీడియో రూపంలో తెలుపుతారో, వారికి రాష్ట్ర స్థాయిలో కాంపెటేషన్ కు ఆహ్వానం అందుతుంది అన్నారు, అలాగే రాష్ట్ర స్థాయిలో ఎంపికైన వారు జాతియ స్థాయిలో కాంపెటేషన్ ఎంపిక చేస్తారు అని అన్నారు.

రాష్ట్ర స్థాయిలో బహుమతులు
మొదటి బహుమతి- 10,000
రెండవ బహుమతి - 7500
మూడవ బహుమతి -5000
(మహిళలకు ప్రత్యేక బహుమతి)-7500
జాతీయ స్థాయిలో బహుమతులు
మొదటి బహుమతి -50,000
రెండవ బహుమతి -40,000
మూడవ బహుమతి -25,000
నాల్గవ స్థానంలో (మహిళలకు ప్రత్యేక బహుమతి) -40,000

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బెజ్జం గంగాధర్, జిల్లా జనరల్ సెక్రటరీ- క్రాంతి కుమార్,నెల్లూరి ఉపేందర్, ఖమ్మం నగర అధ్యక్షుడు- చిలుకపల్లి శ్రావన్ కుమార్, పాలేరు నియోజకవర్గ అధ్యక్షుడు- బానోత్ కిరణ్, వైరా నియోజకవర్గ అధ్యక్షుడు- గరిడేపల్లి కిషోర్

ఖమ్మం నగర ఉపాధ్యక్షుడు- అందే సైదన్ రావు పాలేరు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ- గుగులోత్ సురేష్

నేలకొండపల్లి మండల ఉపాధ్యక్షుడు- కోటేష్

రఘునాథపాలెం మండల అధ్యక్షుడు - ఈశ్వర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# నామా నాగేశ్వరరావు మేనమామ చిత్రపటానికి నివాళులర్పించిన స్థానిక బీఆర్ఎస్ నాయకులు



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు మేనమామ గారైన మారెడ్డి వెంకట నరసయ్య గారి పెద్దఖర్మ కు హాజరై చిత్రపటానికి నివాళులర్పించిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మరియు బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కమల్ రాజు.

ఈ సందర్భంగా మారెడ్డి వెంకట నరసయ్య గారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి జీవన్ కుమార్, పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, బాణాల వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాసరావు, పెంట్యాల పుల్లయ్య, కల్లూరు మాజీ జెడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కబ్జాలతో కుంచించుకు పోతున్న ఖానాపురం చెరువుని రక్షించండి...

అధికారులకు సిపిఎం వినతి



**సికె న్యూస్ ప్రతినిధి ,ఖానాపురం హవేలి :** ఖానాపురం చెరువు చుట్టూ ఉన్న ప్రాంతం మరియు చెరువుకి వెళ్లడానికి ఇల్లెందు మెయిన్ రోడ్ నుంచి డొంక రోడ్డు చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డు క్రమేపి ఆక్రమణలకు గురవుతున్నదని, ఈ ఆక్రమణల వలన రాను రాను చెరువు కుంచించుకు పోతున్నదని అడిగే వారు లేక కబ్జాదారులు ఇష్టారీతిగా చెరువు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఇదంతా గతంలో ఉన్న మరియు ప్రస్తుత అధికార పార్టీ నాయకుల అండదండలతో, అధికార బలంతో జరుగుతున్నదని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ ఆరోపించారు, తక్షణమే అధికారులు స్పందించి ఖానాపురం చెరువును కబ్జాదారుల నుండి రక్షించి చెరువు చుట్టూ ఉన్న డొంక రోడ్డును ఫార్మేషన్ చేయాలని, ఇల్లందు మెయిన్ రోడ్డు నుండి చెరువు కట్టకు వెళ్లే దారిని కూడా రోడ్డు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఎం కమిటీ ఆధ్వర్యంలో నాయకులు ఖానాపురం చెరువును, కబ్జాకు గురైన స్థలాలను పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు మాట్లాడుతూ గతంలో ఈ చెరువు నుండి నీటిని వ్యవసాయ భూములకు వాడుకునే వారని క్రమేపి ఖమ్మం నగరం విస్తరణలో భాగంగా ఖానాపురం గ్రామం కూడా విస్తరించి చిన్నచిన్న కాలనీలు, ప్రాంతాలుగా విస్తరించి ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్నటువంటి మురికి నీటితోపాటు పైన ఉన్న పాండురంగాపురం, జయనగర్ డ్రైనేజీ వాటర్ అంతా చెరువులోకి వదలటం వల్ల చెరువులో నీరు కూడా కలుషితమై చేపలు పట్టుకునే బెస్త వారికి కూడా ఇబ్బందికరంగా తయారైందని, అలాగే చెరువు అలుగు వద్ద రంధ్రం పడి నీరు వృధాగా కిందకు పోతుందని వృధాగా పోయే నీటిని ఆగేవిధంగా చర్యలు చేపట్టాలని, ఈ సమస్యలపై ఖమ్మం కమిషనర్ చొరవ తీసుకొని చెరువు నీరు కలుషితం కాకుండా చూడాలని కోరారు, లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, ఎస్ నవీన్ రెడ్డి, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి, కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల నాయకులు జట్ల ఆనందరావు, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, గడిపల్లి వెంకటేశ్వరరావు, స్థానికులు రామాచారి, వాకధాని శ్రీహరి, బుడిగ శ్రీను, పిన్నింటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ దీక్షలు ప్రారంభం...

ప్రారంభించిన ఎస్ కే అన్వర్ , ఎం.ప్రసాద్




**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** విద్యుత్ సంస్థలలో అనేక ఏళ్ల తరబడి అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న కార్మికులను వారి అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని రాష్ట్రవ్యాప్త జేఏసీ పిలుపులో భాగంగా ఈరోజు ఖమ్మం న్ పీడీసీఎల్.స్.ఇ కార్యాలయం ఎదుట ఐదు రోజుల దీక్షలు ప్రారంభమయ్యాయి . ఈ దీక్షలలో , జేఏసీ చైర్మన్ గంటా శ్రీనివాసరావు , కన్వీనర్ కాముని ఉపేందర్ , నాయకులు అన్వర్ , కో కన్వీనర్ ఎల్వీ కృష్ణారావు , కో చైర్మన్ ధరావత్ గోపి , సహాయ కార్యదర్శి బాధావత్ చందర్ , ఫైనాన్షియల్ సెక్రెటరీ జక్కంపూడి నరేష్ , ఆర్గనైజషన్ కార్యదర్శి ఎం. సంధ్యారాణి , బి.నాగేశ్వరరావు , ఈ.నరేష్ , ఎస్.కె రంజాన్ వలి , డి.రవికుమార్ , జి.నాగరాజు , అప్పిరెడ్డి , జానయ్య , ఆర్ రాజు తదితర కార్మికులు పాల్గొన్నారు . ఈ యొక్క దీక్ష శిబిరాన్ని రాష్ట్ర జేఏసీ బాధ్యులు ఖమ్మం జిల్లా ఇన్చార్జిపేట్ చెప్పమ్మా , ఎన్నమల్ల.నరేందర్ , పాల్గొన్నారు . వీరికి వివిధ విద్యుత్ సంఘాల నాయకులు , సీఐటీయూ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ , 1535 నాయకులు బి విఎస్ మూర్తి , కంపెనీ కార్యదర్శి , ముడిక శ్రీనివాస్ , టీ ఆర్ వి కె ఎన్ జిల్లా అధ్యక్షులు.బి.ఉపేందర్ , 1104 వి.కిరీటా , చారి , నాయకులు తమ సంఘీభావనను మద్దతును తెలిపారు . ఐదు రోజులుగా జరిగే ఈ కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలియపరిచినారు . ప్రభుత్వము అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని , ఆర్టిజన్ల కన్వర్షన్ చేయడం వల్ల విద్యుత్ సంస్థలపై పెద్దగా భారం పడదని ఈ సందర్భంగా పేర్కొన్నారు . కావున యాజమాన్యము , ప్రభుత్వము కలగజేసుకొని వెంటనే ఈ కార్మికులకి న్యాయం చేయాలని జేఏసీ డిమాండ్ చేసింది . ఈ డిమాండ్ ని నెరవేరని పక్షములు రాబోయే రోజులలో కార్మికులు ప్రత్యక్ష ఆందోళనకు దిగవలసి వస్తుందని అన్నారు .

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పథకాల లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ
- అర్హులెవరు ఆందోళన పడవద్దు
- సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి- 20:**అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం కలెక్టర్, స్థానిక 11వ డివిజన్ కవిరాజ్ నగర్, ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు గ్రామంలో కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పర్యటించి, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు కోసం సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న తీరును కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంబిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. తప్పిదాలకు తావు లేకుండా ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వే లో తీసుకుంటున్న సమాచారం, వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఇందిరమ్మ ఇంటికి సంబంధించి దరఖాస్తుదారుల వివరాలు పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రత్యేక యాప్ ద్వారా పూర్తి పారదర్శకంగా సర్వే ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. మొదటి విడతగా ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు, విడతలుగా అర్హులైన ప్రతిఒక్కరికి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.

రైతు భరోసా కింద సాగుకు యోగ్యం కాని భూములను అత్యంత జాగ్రత్తగా గుర్తించాలని, అర్హుల ఎంపిక చాలా ముఖ్యమన్నారు. వివిధ శాఖల ద్వారా, గ్రామ పంచాయతీల ద్వారా ఇచ్చిన మైనింగ్ లీజులు, లే అవుట్ అనుమతులు, ఇటుకబట్టీల, మట్టి తోలకం, నాలా కన్వర్షన్ తదితర అనుమతుల క్రాస్ చెక్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో వెళ్లి సేకరించిన ప్రతి విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలన్నారు. భూముల స్థితిని బట్టి రైతులకు ఇబ్బంది లేకుండా సాగుకు యోగ్యం కానీ భూముల వివరాలను అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. సాగుకు యోగ్యం కాని భూములకు రైతు భరోసా వర్తించదని తెలిపారు.

పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులైన ప్రతి ఒక్కరికి నాలుగు పథకాలు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన అందరికి రేషన్ కార్డు అందజేయడం జరుగుతుందని తెలిపారు.

జాబితాలో తమ పేరు లేదని, తమ వద్దకు సర్వే కు రాలేదని ఆందోళన వద్దని, ఇటువంటి వారు గ్రామ/వార్డు సభల్లో, ఎంపిడివో, తహశీల్దార్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాల్లో దరఖాస్తు చేయాలని ఆయన అన్నారు. ఇట్టి దరఖాస్తుల పరిశీలన చేసి, అర్హులకు లబ్ది చేకూర్చడం జరుగుతుందని అన్నారు.

ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. గ్రామ సభల్లో సర్వే ప్రకారం లబ్ధిదారుల ప్రాధమిక జాబితా ప్రదర్శించడం జరుగుతుందని, అభ్యంతరాల స్వీకరణ, మిస్ అయిన వారి నుండి దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, వార్డ్ ఆఫీసర్ అర్చన, అధికారులు, తదితరులు ఉన్నారు.

# అక్రమ కూల్చివేతలను అడ్డుకుంటాం



**-బాధితులకు అండగా నిలుస్తాం**
**-ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ**

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి నేటికీ సంవత్సరం దాటినప్పటికీ ప్రజా పాలన అనే పేరుతో ఇచ్చిన హామీలను పక్కనపెట్టి ప్రజా సమస్యలను పక్కదారి పట్టించే పాలనగా మారింది సమస్యల పరిష్కారానికి బదులు సంచనాల కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమయం కేటాయిస్తుంది ఇవాళ రాష్ట్రంలో ఏం జరుగుతుందో మనందరం చూస్తున్నాం. ప్రభుత్వం ప్రత్యర్థుల మీద విషం చిమ్ముతుంది.ప్రజల దృష్టి మరల్చడానికి ఒక డైవర్షన్ పాలిటిక్స్ కు ప్రయత్నం చేస్తూ హైడ్రా పేరుతో హైడ్రామా మూసీ నది ప్రక్షాళన అని పేద బలహీన వర్గాలు నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను ఈరోజు ఉన్న ఫలంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా కూలగొడుతున్నటువంటి పరిస్థితిని కూడా మనం చూస్తూ ఉన్నాం. అదే తరహాలో ఈరోజు ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 30 డివిజన్ సుందరయ్య నగర్ రోడ్డులో నివసిస్తున్నటువంటి పేదల ఇండ్లకు 80 అడుగులకు మార్కింగ్ చేసి ఉన్నపలంగా వాళ్ళని ఖాళీ చేయాలంటూ మీ ఇల్లులు కూలగొడతామంటూ వారిని భయభ్రాంతులకు గురి చేయటం జరుగుతుంది వాస్తవానికి ఆ రోడ్డు రద్దీగా ఉండేటువంటి రోడ్డు కాదు ఆ రోడ్ అటు సైడ్ మున్నేరు ప్రభావిత ప్రాంతం స్థానికులంతా అసలు మాకు ఈ 30 అడుగుల రోడ్డు సరిపోతుంది అంత పెద్ద రోడ్డు ఎందుకు అని చెప్పినా పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తం చేస్తూ ఉన్నారు. గతంలో ఖమ్మం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన గౌరవ మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్ గారి ఆధ్వర్యంలో మురికి కూపంగా ఉన్న ఈ ప్రాంతాన్ని వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి ఆహ్లాదకరంగా పార్కులను తీర్చిదిద్ది ఒక మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. మరి ఈరోజు ఈ విధంగా ఇండ్లకు మార్కింగ్ చేసి ఇండ్లని కూలగొట్టాలని చూస్తున్న ఈ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, వారి కార్పొరేటర్ల తో కలిసి పువ్వాడ అజయ్ కుమార్ గారి సూచనల మేరకు ఆ ప్రాంతానికి వెళ్లి బాధితులతో చర్చించి అనంతరం మీడియాతో మాట్లాడారు.మీరు భయపడాల్సిన అవసరం లేదని మీకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మీ ఇండ్ల జోలికి వస్తే మేమే ముందు నిలబడతాం ఈ విషయంపై కచ్చితంగా కౌన్సిల్ సమావేశంలో చర్చిస్తాం మీ ఇల్లులు పోకుండా మేము అడ్డుగా నిలబడతామని వారికి ధైర్యాన్ని చెప్పి, గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారిని తక్షణమే ఈ చర్య పై మీరు క్షుణ్ణంగా పరిశీలించి ఈ రోడ్డు సమస్యని అధికారులతో చర్చించి ఈ పేదల ఇల్లు పోకుండా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ముక్కల కమల, మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్, కార్పొరేటర్లు రుద్రగాని శ్రీదేవి ఉపేందర్, తోట ఉమారాణి వీరభద్రం, పసుమర్తి రామ్మోహన్, బుడిగం శ్రీనివాస్, మాటేటి అరుణ నాగేశ్వరరావు, మోతారపు శ్రావణి సుధాకర్, కూరాకుల వల్ల రాజు, డోన్ వాన్ సరస్వతి రవి, పల్లా రోసిలీనా, పగడాల శ్రీవిద్య, దాదే అమృత, యూత్ నాయకులు మాటేటి కిరణ్ ముక్కాల రాజేష్ స్థానిక నాయకులు బైరుమల్లు మధు, ధారావతు నరేష్, కందుల నాగరాజు, రాధా, నాగేందర్ బాబు, గోపి, సతీషు, ఎర్ర వెంకటేష్, గోపాల్, క్రాంతి, అజయ్, నవీన్, నరేష్, సుంకరి చంద్రశేఖర్, బ్రహ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో వెండి పతకాన్ని కైవసం చేసుకున్న ఏకేయూ విద్యార్థి మహేష్...




**ఒంగోలు సికె న్యూస్ ప్రతినిధి,**అదొక మారు మూల పల్లెటూరు.ప్రకాశం జిల్లాకు శివారు ప్రాంతంలో అటవీ ప్రాంతానికి దూరంగా అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన ప్రాంతం. ఆ గ్రామమే కనిగిరి నియోజక వర్గం పరిధిలోని సి.ఎస్.పురం గ్రామం.ఆ ప్రాంతంలో నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలను కల్పించేందుకు పొదిలికి చెందిన బెల్లంకొండ విద్యాసంస్థల యాజమాన్యం ఏర్పాటు చేసిన కళాశాలయే సి.ఎస్.పురం లోని బెల్లంకొండ డిగ్రీ కళాశాల.ఆ కళాశాలలో చదువుతున్న ఎన్.మహేష్ మట్టిలో మాణిక్యం లాగా మెరిసి జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయి కాదు...ఏకంగా దేశ స్థాయిలోనే 73 కిలోల విభాగంలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రన్నర్స్ గా నిలిచి వెండి పతకాన్ని కైవసం చేసుకున్నట్లు ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ సోమవారం విలేఖర్ల కు తెలిపారు.పంజాబ్ రాష్ట్రం లోని లూథియానా లో ఉన్న లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్శిటీ నందు జనవరి 15 నుంచి 18వ తేదీ వరకు జరిగిన అఖిల భారత యూనివర్శిటీ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో మహేష్ ఈ ఘనతను సొంతం చేసు కున్నాడు. మహేష్ ప్రస్తుతం సి.ఎస్.పురం లోని బెల్లంకొండ డిగ్రీ కళాశాలలో బి.ఏ మొదటి సంవత్సరం చదువుచున్నాడు.ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏర్పాటై కేవలం రెండు సంవత్సరాలు మాత్రమే అయినప్పటికీ, క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన ఉమ్మడి ప్రకాశం జిల్లా లోని ఏ.కే.యూ గుర్తింపు పొందిన కళాశాలల నుంచి ఆయా కళాశాలల వ్యాయామ అధ్యాపకుల సహకారంతో మట్టిలో మాణిక్యం లాంటి క్రీడాకారులను గుర్తించిన ఏ.కే.యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్ సదరు క్రీడాకారులకు ఏ ఆటలో అయితే మంచి ప్రావీణ్యం ఉందో, సదరు ఆటలోనే ప్రత్యేక శిక్షణ ఇప్పించి, ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్, ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ తదితర స్థాయిలలో అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను స్థానిక ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి హరిబాబు తదితరుల సంపూర్ణ సహకారంతో అఖిల భారత యూనివర్సిటీల స్థాయిలో ఆడేందుకు అవకాశం కల్పించడం జరిగింది. అంతే కాకుండా ప్రస్తుతం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున అఖిల భారత స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో రన్నర్స్ గా నిలిచిన మహేష్ కు సదరు బెల్లంకొండ డిగ్రీ కళాశాల చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మి, కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు తదితరులు కూడా సహాయ సహకారాలు అందించారు.73 కిలోల విభాగంలో రన్నర్స్ విజేతగా నిలిచిన మహేష్ కు అర్జున్ అవార్డు గ్రహీత పరమేశ్వర శర్మ చేతుల మీదుగా లూదియానాలో వెండి పతకాన్ని స్వయంగా బహుకరించారు.ఈ కార్యక్రమంలో ఎల్.పి.యూ డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ సౌరవ్ లకన్ పాల్, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డైరెక్టర్ డాక్టర్ వకుల్ , ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవీ వర ప్రసాద్, బహుమతి గ్రహీత ఎన్.మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత స్థాయిలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున సి.ఎస్.పురం లోని బెల్లంకొండ డిగ్రీ కళాశాల నుంచి పాల్గొనడమే కాకుండా రన్నర్స్ గా నిలిచి వెండి పతకాన్ని కైవసం చేసుకున్న ఎన్.మహేష్ ను ఏ.కే.యూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి, హరి బాబు,యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సి.డి.సి డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర, ఏ.కే.యూ బోధన, బోధనేతర సిబ్బంది, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ క్రీడాకారుల సెలక్షన్ కమిటీ సభ్యులు గంటా సాయి సురేష్ లతో బాటు సి.ఎస్.పురం లోని బెల్లంకొండ డిగ్రీ కళాశాల చైర్మన్ బెల్లంకొండ విజయ లక్ష్మి, కరస్పాండెంట్ మద్దుల శ్రీనివాసులు, సహచర విద్యార్థులు మహేష్ ను హృదయ పూర్వకంగా అభినందించారు.

# గోల్డెన్ డిలైట్‌లో అషు రెడ్డి మెరుపులు

సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడూ కొత్త లుక్‌లతో మెరిసిపోతున్న ఆషు రెడ్డి తన అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో గ్లామర్ పిక్స్ షేర్ చేయడంలో ముందుండే ఆషు, ఇప్పుడు తన లేటెస్ట్ ఫోటోషూట్‌తో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. "గోల్డెన్ డిలైట్" క్యాప్షన్‌తో షేర్ చేసిన ఈ ఫోటోలో ఆమె వేసిన అద్భుతమైన గోల్డెన్ ప్రింటెడ్ బాడీ ఫిట్ డ్రెస్, దీనికి జతగా ధరించిన స్టైలిష్ డెనిమ్ జాకెట్ ఆమెకు మరింత గ్లామర్ ని తీసుకువచ్చింది.ఆమె వైభవంగా మెరిసే హావభావాలు, ఆడిట్యూడ్ నెటిజన్ల మనసులను బాగా ఆకట్టుకున్నాయి. ఆషు రెడ్డి గతంలో జూనియర్ సమంతగా గుర్తింపు తెచ్చుకుని, తనకంటూ ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్‌ను సొంతం చేసుకుంది. అయితే, ఇటీవల ఆమె ఈ ఇమేజ్‌కు దూరంగా వెళ్లి తనకంటూ ప్రత్యేకమైన స్టైల్ స్టేట్మెంట్‌ను క్రియేట్ చేసుకుంటోంది. ఈ ట్రాన్సిషన్‌లో ఆమె లుక్, ప్రెజెన్స్ మరింత ఇంప్రెసివ్‌గా మారాయి."హ్యాపీ సోల్స్ ఆర్ ద ప్రెట్టియెస్ట్" అనే క్యాప్షన్ కూడా ఆమె కాన్ఫిడెన్స్‌ను ప్రతిబింబిస్తోంది. ఫిట్‌నెస్ మీద దృష్టి పెట్టిన తర్వాత ఆమె గ్లామర్ లుక్ మరింత అందంగా మారింది.

ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ తాజా ఫోటోలు అభిమానులకు మాత్రమే కాకుండా, నెటిజన్లకు కూడా ఫుల్ టాక్ ఆఫ్ ద టౌన్ అయ్యాయి. ఆషు రెడ్డి ధరించిన గోల్డెన్ ప్రింటెడ్ డ్రస్ ఆమె అందాన్ని హైలైట్ చేస్తూ ప్రత్యేకమైన లుక్ ఇస్తోంది.ఆమె తన లుక్‌తోనే కాకుండా ఫోటోకి ఇచ్చిన క్యాప్షన్‌తో కూడా ప్రత్యేకమైన మెసేజ్‌ని అందించింది. నేనే ఒక స్టైల్ అంటూ గతంలో చెప్పినట్లు, ఈ లుక్ ఆమె వ్యక్తిత్వానికి, ఆత్మవిశ్వాసానికి తార్కాణంగా నిలిచింది. ఆషు రెడ్డి సోషల్ మీడియాలో తన ఫాలోవర్స్‌ను కేవలం గ్లామర్ షోతోనే కాదు, కాన్ఫిడెంట్ లుక్‌లు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్ ద్వారా కూడా అట్రాక్ట్ చేస్తోంది. ఈ ఫోటోల్లో ఆమె వేసుకున్న డ్రస్ ఫ్యాషన్‌కి హై గ్లామర్ టచ్‌తో మోడ్రన్ ట్రెండ్‌ని మిళితం చేసినట్లు కనిపిస్తోంది. ఇలాంటి యూనిక్ లుక్‌లు ఆమెను సోషల్ మీడియాలో మరింత ప్రత్యేకంగా నిలిపాయి.





## ట్రెండీ లుక్స్‌పై షానయా కపూర్‌కి చాలా ఇష్టం





## ఆషికా రంగనాథ్ లేటెస్ట్ గ్లామరస్ షూట్

# అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో స్టన్ అయ్యేలా..

ఇటీవలే తన కొత్త ఫోటోషూట్ ను ఇన్‌స్టాగ్రామ్ లో పంచుకున్న అనన్య నాగళ్ల, సెన్సేషన్ గా మారింది. ఈ సారి బ్లాక్ కలర్ అవుట్‌ఫిట్ లో సొగసును మెరిపిస్తూ అందరి దృష్టిని ఆకర్షించింది. "బ్లాక్ లవ్%%" అనే క్యాప్షన్ తో తన ఫోటోలను షేర్ చేయగా, నెటిజన్లు ఇన్‌స్టాగ్రామ్ ను కామెంట్లతో ముంచెత్తారు. ఈ గ్లామర్ ఫోటోల ద్వారా అనన్య తనలోని స్టైలిష్ మరియు ఎలిగెంట్ లుక్స్ ని అందరికీ పరిచయం చేసింది.అనన్య నాగళ్ల బ్లాక్ కలర్ డ్రెస్ లో ఉన్న ఈ పిక్స్ ఫ్యాషన్ ప్రియులను స్టన్ అయ్యేలా చేశాయి. సింపుల్ మరియు క్లాసి జ్యూయల్రీతో తన లుక్ ను మరింత ఎలివేట్ చేసింది. చోకర్ నెక్లెస్, ట్రెడిషనల్ ఇయర్ రింగ్స్ తో తన లుక్ కు ప్రత్యేకతను తీసుకొచ్చింది. ఈ లుక్ లో అనన్యకు వచ్చిన స్పందన చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ ఎంపికలలో ఉన్న విశిష్టత స్పష్టంగా కనిపిస్తుంది.ఈ ఫోటోలు పోస్ట్ చేసిన కొన్ని గంటల్లోనే వేలకు పైగా లైక్స్ మరియు కామెంట్స్ తో వైరల్ అయ్యాయి. "నువ్వు కూడా గ్లామర్ డోస్ తో షాక్ ఇచ్చేస్తున్నావు" అంటూ ఒక కామెంట్ ఉండగా, మరికొంతమంది ఆమె అందంపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అనన్య నాగళ్ల పట్ల అభిమానుల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే, ఆమె కెరీర్ లో ఈ గ్లామర్ లుక్ ఒక కొత్త అధ్యాయం లాంటిదని చెప్పవచ్చు.అనన్య తన సినిమా కెరీర్ లో మోస్ట్ లీ పర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్ రోల్స్ పై దృష్టి సారించినప్పటికీ, ఈ విధంగా గ్లామర్ పిక్స్ తో కూడా సర్‌ప్రైజ్ చేయడం చూస్తుంటే, అభిమానుల అంచనాలను పెంచుతోందని చెప్పాలి.